







నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
ఆదివారం
7-4-2024
పేజీలు 16
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం







## మే 10న సింహాద్రి నాథుని నిజరూప దర్శనం

### దాతల సహకారంతోనే దేవాలయాల అభివృద్ధి
### ఈవోకు రూ. లక్ష చెక్ అందించిన ఆలయ ట్రస్టీ గంట్ల శ్రీనుబాబు దంపతులు



విశాఖపట్నం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ : దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలము శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామి . ఆలయంలో మే 10న అప్పన్న నిజరూప దర్శనం అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే చందన సమర్పణకు సంబంధించి అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు దంపతులు శనివారం ఆలయ ఈవో సింగం శ్రీనివాస్ మూర్తిని కలిసి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దాతల సహకారంతోనే దేవాలయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయన్నారు. ఇటీవలే సింహగిరిపై చేపట్టిన శ్రీ నారసింహమహా యజ్ఞం పూర్తి స్థాయిలో విజయవంతం కావడానికి దాతల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. చందన సమర్పణ కు ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తొలి విరాళం అంద చేయడం అభినందనీయం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి యేటా చందన సమర్పణకు సంబంధించి తాను లక్ష చొప్పున విరాళంగా అందించడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో దేవస్థానం అమలు చేసిన స్వర్ణ తులసీదళాలు, స్వర్ణ పుష్పార్చనకు సంబంధించిన పథకాలకు బంగారము కొనుగోలు కోసం విరాళం అందజేశానన్నారు. అన్నప్రసాదానికి మిగతా 2లో

## దేవరాపల్లిలో
## 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత

### తారెత్తిస్తున్న ఎండలు

విశాఖపట్నం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ : విశాఖలో ఉష్ణోగ్రత నిప్పుల కుంపటిని తలపిస్తోంది. రోజు రోజుకూ పెరుగుతూ జనాలను అల్లాడిస్తోంది. విశాఖ మహా నగరంతో పోల్చుకుంటే సమీపంలోని దేవరాపల్లిలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు అందరినీ హడలెత్తిస్తోంది. రాష్ట్రమంతా సుమారుగా 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే...విశాఖ సమీపంలోని దేవరాపల్లిలో మాత్రం 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. గ్రామీణ విశాఖలో ఇంత ఎండలు ఏప్రిల్ మాసంలో చూసింది లేదు. అందుకే ఇప్పుడే ఇలా ఎండలు తారెత్తిస్తుంటే భవిష్యత్తులో రోహిణీ కార్తెను గుర్తు చేసుకుని భయ పడుతున్నారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో చాలా వరకూ 42 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనం బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. శనివారం అనకాపల్లి జిల్లా దేవరాపల్లి, వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్లలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ తొలివారంలోనే ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటితే మే నెల పరిస్థితి ఏంటన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదవుతోంది. నేడు 179 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 209 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీచేసింది. అలాగే, ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు దాటే వరకు బయటకు రావొద్దని హెచ్చరికలు జారీచేసింది.

## రూ.50 లక్షల అంతరాష్ట్ర మద్యం పట్టివేత

### - జిల్లా ఎస్పీ మురళి కృష్ణ



అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా యలమంచిలి సర్కిల్ లోని సుమారు రూ. 50 లక్షల విలువ గల అంతరాష్ట్ర మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగపాక మండల కేంద్రంలో ఈ నెల 6 వ తేదీన ఎస్ఐ ప్రసాదరావు మధ్యాహ్నం 12.00 గంటలకు తన సిబ్బందితో కలిసి మునగపాక గ్రామంలో అక్రమ మద్యం రవాణా జరుగుతుందని రాబడిన ముఖ్యమైన సమాచారంపై వెళ్లగా సోమలింగపాలేనికి చెందిన కర్రీ వెంకట స్వామి తండ్రి (లేటు) ఆదినారాయణ, కర్రీ ధర్మ తేజ తండ్రి వెంకట స్వామి, బొడ్డేటి దినేష్ కుమార్ తండ్రి రామ శివ అను ముగ్గురు వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై అనుమానాస్పద వస్తువులను పట్టుకెలుతుండగా మిగతా 2లో

## గీత చుట్టూ..
# అక్రమ గీతలే..!

### అరుకు ఎంపీ పోటీ చేస్తున్నా కలిసి రాని కూటమి
### ఎక్కడికక్కడే నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనం
### ఎస్టీ కాదని, బ్యాంకు మోసం కేసుల్లో నిందితురాలని ప్రత్యర్థుల ప్రచారం
### ఛోటా...మోటా నేతలు తప్పా కానరాని ముఖ్య నేతలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా అరుకు పార్లమెంట్ నియోజక వర్గం అంటే అంత ఆషామాషీ విషయం కాదు. ఏపీలో ఈ నియోజక వర్గానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. గిరిజన ప్రజలు మాత్రమే ఉండే ఈ నియోజక వర్గం దేశంలోనే ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ పార్లమెంట్ పరిధిలో పాడేరు, పార్వతీపురం, సాలూరు, కురుపాం, రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. వీటన్నింటి నుంచీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా గిరిజనులే ఉండడం మరో ప్రత్యేకత. అయితే ఇంతటి ప్రతిష్టాత్మకమైన అరుకు ఎంపీగా కూటమికి చెందిన బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత బరిలో దిగారు. ఇలా బరిలో దిగినప్పటి నుంచీ ఆ నియోజక వర్గంలో ఆమెపై వ్యతిరేక ఆందోళనలు హోరెత్తాయి. అసలు ఆమె గిరిజనురాలే కాదని పెద్ద ఎత్తున గిరిజన సంఘాలు నిరసనలు జోరందుకున్నాయి. ఈమెకు కూటమి నేతల నుంచి సహకారం కరువైంది. ఎన్నికల ప్రచారంలో ఆమె వెనక అసలు నేతలు ఎవ్వరూ పాల్గొనడం లేదు. పట్టుమని పది ఓట్లు లేని నేతలను వెంటేసుకుని ఆమె చేస్తున్న ప్రచారం కూటమి వర్గంలో కలకం రేపుతోంది.

**గీత మెడకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కేసు...!**

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ 30 జూన్ 2015న కొత్తపల్లి గీత మరియు ఆమె భర్త, విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు మరో ముగ్గురిపై హైదరాబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్‌ను మోసం చేసినట్టు కేసు నమోదు చేసింది. గీత బ్యాంకును మోసం చేసేందుకు నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలపై చార్జిషీట్ దాఖలు చేసింది. గీత, ఆమె భర్త బ్యాంకుకు తప్పుడు వివరాలు అందించారని, బ్యాంకును మోసం చేశారని, దీని వలన బ్యాంకు రూ.42.79 కోట్లు నష్టపోయిందని సిబిఐ నివేదించింది. వైఎస్ఆర్‌సి మాజీ ఎంపి కొత్తపల్లి గీత, ఆమె భర్త పి.రామకోటేశ్వర్‌రావులపై పిఎన్‌బి దావా వేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు రుణాన్ని మోసం చేసిన కేసులో సిబిఐ కోర్టు గీతకు విధించిన ఐదేళ్ల జైలు శిక్షపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. అలాగే వారికి బెయిల్ మంజూరు చేసింది.

**గీత వెంట రాని కూటమి..!**

బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన కొత్తపల్లి గీత పట్ల ఆ పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బీజేపీలో స్థానిక నేతలు ఎందరో ఉన్నప్పటికీ వారందరినీ కాదని గీత సీటు సాధించినా స్థానిక టీడీపీ జనసేన నేతల నుంచి ఎలాంటి సహకారం అందడం లేదు. టీడీపీలో సీనియర్లను పక్కనబెట్టిన టీడీపీ అధిష్టానం అనూహ్యంగా కొత్తగా పార్టీలోకి వచ్చిన వెంకట రమేష్‌నాయుడు పేరును ప్రకటించింది. దీంతో ఆ పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, ఎంవీఎస్ మిగతా 2లో

## సీఎం రమేష్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి

### ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి



అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: కడప నుంచి ఇక్కడికి వలస వచ్చి ఈ ప్రాంతీయులు పై రౌడీయిజం చేస్తున్న సీఎం రమేష్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం అనకాపల్లిలో జరిగిన వైసీపీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేదానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనకాపల్లి పార్లమెంటు స్థానానికి స్థానికుడు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును బరిలోకి దించడం జరిగిందని అన్నారు. బూడి నాయకత్వంలో ఏడు నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎంపీ అభ్యర్థిగా అనకాపల్లిలో అడుగుపెట్టిన సీఎం రమేష్ చోడవరంలో అధికారులపై దౌర్జన్యం చేయడం ప్రజలు గమనిస్తున్నారని ఇటువంటి వ్యక్తి గెలిస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ సీఎం రమేష్ నోట్ల కట్టలు, మద్యం వెదజల్లి అక్రమ మార్గంలో గెలుపొందాలని చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. చోడవరంలో బాహాటంగా విధి నిర్వహణలో ఉన్న అధికారులపై చేసిన రౌడీయిజంను జిల్లా ప్రజలంతా చూసారని అన్నారు. కూటమి అంటూ మూడు పార్టీలు మనతో యుద్దానికి బరిలోకి దిగాయని మిగతా 2లో

### కొత్త అమావాస్య
## జాతరకు సిద్ధం

### నెల రోజుల జాతరకు సిద్ధమైన శ్రీ నూకంబిక దేవస్థానం
### భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం
### - ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్





**అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలి వేల్పు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర కొత్త అమావాస్య, ఉగాదికు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ అన్నారు. శనివారం ఆలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఈనెల 7 నుండి మిగతా 2లో

## దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి రా..

### -ధర్మానకు కూటమి అభ్యర్థి సవాల్-అసత్య ఆరోపణలు.. అక్రమ కేసులపై మండిపాటు -సైకిల్ యాత్రతో క్యాడర్లో జోష్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా 80 అడుగుల రోడ్డులోని జిల్లా పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో గొండు శంకర్ మాట్లాడారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఎన్నికల కోడ్ ను ఉల్లంగిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ఓటర్లు ఇచ్చే తీర్పునకు భయపడి తనపై మార్ఫింగులతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కులసంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తాను కూటమిలోని జనసేన. బీజేపీ నేతలు కార్యకర్తలతో సమావేశమైతే అక్రమంగా కేసులు నమోదు చేస్తూ నోటీసులు పంపిస్తున్నారని తెలిపారు. ఎన్ డి ఎ ఉమ్మడి అభ్యర్థిగా తన విజయం ఖాయమని వెన్నులో వణుకు మిగతా 2లో

### అందరికీ ఆమోదయోగ్యంగా..
## పంచ గ్రామాల సమస్య పరిష్కరిస్తా

### వైస్సార్సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ



విశాఖపట్నం, ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్ అర్హతే ప్రామాణికంగా, రాజకీయ రహితంగా, సంక్షేమ ఫలాలు అందిస్తున్నది జగన్మోహనరెడ్డి అని వైస్సార్సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. సింహాచలంలో శనివారం కాపు ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. అందరికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సమస్య న్యాయమైనదైతే చెప్పాల్సిన అవసరం లేకుండానే హామీ ఇవ్వండి ఖచ్చితంగా పరిష్కరిద్దామని ఆమె సూచించారు .

సింహాచలంలో పంచ గ్రామాల భూ సమస్య పై జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. కాపులను రాజకీయం గా గుర్తించింది వైస్సార్సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని భీమిలి ఎం ఎల్ ఏ, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. కీలక పదవినిచ్చి, పలు మంత్రిత్వ పదవులు ఇచ్చి కాపు జాతిని గౌరవించింది జగనన్న అని అన్నారు. పేదవాడు బాగుండాలంటే సీఎం గా జగనన్న ఉండాలన్నారు. విశాఖ బ్రాండ్ వాల్యూ ను పెంచుకోవాలంటే జగనన్న ముఖ్యమంత్రి మిగతా 2లో



## సుపరిపాలనకే ఓటెయ్యండి



6 లో

## ప్రత్యర్థి గుండెల్లో గుబులు పుట్టేలా ప్రచారంలో దూసుకుపోతున్న వంశీకృష్ణ



6 లో

## కూటమి అభ్యర్థులంతా గెలవాలి

### మోడీ నాయకత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ రావాలి
### నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలి
### అరకు ఎంపీ భాజపా అభ్యర్థి కొత్తపల్లి గీత పిలుపుల



పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్.. ఇంటింటికి ఒక పువ్వు భారతదేశానికి ఒక దండ అన్న మాదిరి క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సమిష్టి కృషి సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి అరకు ఎంపీ తో పాటు ఏడు నియోజకవర్గాలకు చెందిన తెదేపా, జనసేన, భాజపా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత పిలుపునిచ్చారు. తన నివాసంలో ఏడు నియోజకవర్గాలకు చెందిన కూటమి అభ్యర్థులు ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా నియోజకవర్గాల్లో గెలుపు ఓటమి పరిస్థితులు క్షేత్రస్థాయి నాయకత్వం నుండి అగ్ర నాయకత్వం వరకు ఉన్న సామర్థ్యాలు, మూడు పార్టీ నేతలు నడుమ ఉన్న సఖ్యత గ్యాప్ తదితరాలపై సూటిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీల నడుమ నాయకుల మధ్య చిన్నపాటి ఆరా మరికలు ఉండటం సహజమేనని నాయకులు అందర్నీ కలుపుకొని సమన్వయం మిగతా 2లో

## వేములవలస ,పల్లిపేటలో ఇంటింటా ఎన్నికలప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి



**ఆనందపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్** : మండలం లో వేములవలస ,మరియు పల్లె పేటలల గ్రామంలలోఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు బలపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి,ని చేయాలని కోరారు, ఈ సందర్భంగా గత నాలుగున్నరలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మరల వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని,ఇంటి వద్దకే పథకాలు రావాలంటేఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని,కోరారుఈ అసందర్భంగా కరపత్రలు పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండపార్టీ అధ్యక్షుడు బంక సత్యం , ఎంపీటీసీ,మాజీ మార్కెట్ చైర్మన్ ,పిన్నింటి రమణ. కోరాడ,సర్పంచ్ బి ఆర్ బి నాయుడు ,చిన్నయ్య పాత్రుడు ,దశరథరాంబాబు, కూరాకుల వెంకటేష్ మాజీ సర్పంచ్ కోరాడ అప్పల సోమినాయుడు, ,,యూత్ ప్రెసిడెంట్స్ స్వామి ,మాజీ ఎంపీటీసీ పడాల రాము లస్థానిక ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాండ్రంగి బ్రిడ్జి హామీ మరిచిన గత పాలకులపై గ్రామ ప్రజలు మండిపాటు



**పద్మనాభం, ఏప్రిల్6,మేజర్ న్యూస్:**మండలంలో పాండ్రంగి గ్రామ గోస్తనీ నది బ్రిడ్జి నిర్మాణ హామీను మరిచిన గత పాలకులుపై గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం గ్రామంలో భీమిలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిని నాగోతు నాగమణి తన అనుచరులపై ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఆమె తో మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి గ్రామంలోకి వచ్చిన నాయకులు బ్రిడ్జి నిర్మించి దానిపైనే నడిచి వస్తామని చెప్పిన నాయకులు అధికారం దక్కగానే బ్రిడ్జినీ మరిచిపోయి కుంటిసాకులు చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన తరువాత నాయకులు కాలయాపన చేసి తప్పించుకుంటున్నారని వారు విమర్శించారు. అలాగే గ్రామంలో మురికి కాలువలు కూడా గత పాలకులు నిర్మించలేకపోయారని వారు ఆరోపించారు. గత పాలకులు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేసారని వారు మండిపడ్డారు. దీనిపై నాగమణి మాట్లాడుతూ గత పాలకులు స్థానికులు కాకపోవడంతో గ్రామాల సమస్యలను పట్టించుకోలేదని, తాను స్థానికరాలై ఉన్నాని తనను గెలిపిస్తే ప్రజా సేవకే అంకితమవుతారని ఆమె హామీ ఇచ్చారు. ముందుగా గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామికి పూజలు చేసారు.అనంతరం గ్రామంలో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించారు.

## వెల్లంకి గ్రామపంచాయతీలో వైఎస్సార్‌సీపీ రాజీనామా చేసిన సీనియర్ నాయకులు



**ఆనందపురం ఏప్రిల్ 6 మేజర్ న్యూస్:** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామపంచాయతీ లో గల సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ్ రావు మరియు వార్డు మెంబెర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు . రాష్ట్ర ప్రయోజనాల దృశ్య, మరియు గంటా శ్రీనివాస్ రావు చేసిన అభిమానంతోనే టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాకర వెంకటరమణ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో సేవలందించి 2019లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సబ్బం హరి గారి గెలుపుకు అహర్నిశలు కష్టపడి, ప్రభుత్వం ఓడిపోయిన తర్వాతే కార్యకర్తల మొనవాడి కోసమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని ఇప్పుడు సొంతగూటికి చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, మూడో వార్డు పిన్నింటి అమలా రాంబాబు, ఐదవ వార్డ్ కాకర పద్మ, ఆరో వార్డు వసి అది లక్ష్మి పైడిరాజు, తొమ్మిదో వార్డ్ అక్కరబోయిన నర్సింగ్ రావు, పదవ వార్డు మెంబర్ యర్రంశెట్టి అప్పలరాజు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో కులగణన అంశం చేర్చడంపై హర్షం



**నర్సీపట్నం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ మేనిఫెస్టోలో కులగణన అంశాన్ని చేర్చినందుకు జ్యోతిబాపూలే ఆల్ ఇండియా ఓ బి సి అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో కులగణన కార్యక్రమాన్ని చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీ కి జ్యోతిబాపూలే ఓబీసీ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## ఎన్ఎస్ ఆర్ ఐ టి యూనిట్, లయన్స్ క్లబ్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు



**ఆనందపురం ఏప్రిల్ 6మేజర్ న్యూస్ :**మండలంలోని శొంఠ్యాం లో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల యూనిట్, లయన్స్ క్లబ్, విశాఖపట్నం ఆద్వర్యంలో శనివారం ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు నిర్వహించెను. ప్రిన్సిపాల్ మాట్లాడుతు రక్తదానం అనేది ఒక వ్యక్తి కి ప్రాణదానం చేయడానికి ఉపయోగపడుతుంది. లయన్స్ క్లబ్, విశాఖపట్నం కోఆర్డినేటర్ సుధాకర రావు సమక్షములో నిర్వహించబడింది. 83 యూనిట్స్ బ్లడ్ ను స్టూడెంట్స్ స్టాఫ్ డొనేట్ చేయడం జరిగింది. కళాశాల యాజమాన్యం , . శంభు ప్రసాద్( ప్రిన్సిపల్),. రాజ మురుగదాస్ (డైరెక్టర్), హరగోపాల్మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్

# రాష్ట్ర ప్రజలందరికీ జగన్ రెడ్డి 'ముడ్డి గిల్లి జోల పాడాడు'

## ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ.

**అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలోని కె.ఎన్.ఆర్ పేటలో శనివారం ఉదయం జరిగిన కాఫీ విత్ కేడర్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ , మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కె.ఎన్.ఆర్ పేట సంబంధించిన కార్యకర్తలు, ప్రజలు ప్రాంత సమస్యలపై గళమెత్తారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు రాజశేఖర్ రెడ్డి లాగ మంచి పరిపాలన అందిస్తాడు అనే ఉద్దేశంతో ఒక ఛాన్స్ ఒక ఛాన్స్ అని తల్లిని చెల్లిని అందరినీ వాడుకొని పదవుల్లోకి వచ్చిన తర్వాత సొంత బాబాయిని చంపించి తల్లిని చెల్లిని కూడా బయటికి నెట్టేసిన దుర్మార్గపు రాజకీయాలు చేశాడని అన్నారు. అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్రంలో మద్యం, గంజాయి, ఇసుక, మైనింగ్ భూకబ్జాలు మీద ఉన్నటువంటి శ్రద్ధ అభివృద్ధి మీద పెట్టి ఉండుంటే ఈరోజు మనకి పరిస్థితి వచ్చేది కాదని, బటన్ నొక్కుతున్నాను అక్క చెల్లెలు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాను అని చెబుతూ అదే అక్క చెల్లెమ్మ దగ్గర పన్నుల రూపంలో రూపాయి తీసుకొని పావలా తిరిగి ఇస్తున్నాడు అన్న సంగతి



గ్రహించాలని అన్నారు. ఇదంతా చూస్తుంటే పూర్వకాలం "ముడ్డి గిల్లి జోల పాడిన" సామెత గుర్తొస్తుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా ఈ విధంగా ఉందని అన్నారు. ఇటువంటి దుర్మార్గపు పాలనను కూకటి వేళ్లతో పెకలించే సమయం ఆసన్నమైందని కనుక తెలుగుదేశం చంద్రబాబు జనసేన పవన్ కళ్యాణ్ బిజెపి నరేంద్ర మోడీ ముగ్గురు త్రిమూర్తుల్లా కలవడం మన అదృష్టం అని, ఈ కలయిక వల్ల కచ్చితంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపేందుకు ఇక ఏ శక్తులు త్రిమూర్తులు దగ్గర పని చేయవని కనుక మీరందరూ ఈ నెల రోజులు పాటు కష్టపడి ఉమ్మడిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు జనసేన గ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి ఓటు బిజెపి కమలం గుర్తుపై వేసే విధంగా ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను మనకు జరిగిన అన్యాయాల గురించి వివరిస్తూ ప్రభావితం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మీరు అడిగిన మీ ప్రాంత సమస్యలపై మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ప్రాంత నాయకులతో చర్చించి మీ సమస్యలన్నీ నూటికి నూరు శాతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, చూచుకోండ రమణ, జాజిమొగ్గల అప్పలరాజు, యర్రా వెంకట సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు సిరిసిపల్లి ప్రసాద్, చేబోలు దుర్గాప్రసాద్ , యాతా గోపీ, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# తూర్పులో ఎంవివి ఎన్నికల ప్రచారం

**విశాఖపట్నం,ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ తూర్పు నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ ప్రజలు ఎన్నికల ప్రచారంలో నీరాజనాలు పలుకుతున్నారు. ఈ మేరకు శనివారం విశాఖ స్థానిక జీవీఎంసీ 17వ వార్డు ఎంపీపీ కాలనీ సెక్టార్-08 టీటీడీ కల్యాణ మండపము నుండి నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎంవివి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా, ఏపీ అభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలంటే మరలా ఏపీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎం వి వి సత్యనారాయణ అన్నారు. ఇప్పటికి వార్డ్ లో కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రచారానికి గాను ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని, మహిళలు హారతులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు



## ఆటో బోల్తా 9 మంది గాయాలు



జి. మాడుగుల.ఏప్రిల్ 6. మేజర్ న్యూస్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఒక మండలం నుండి మరొక మండలానికి ఉపాధి కూలీలుగా వెళ్ళిన 9 మంది తమ స్వగృహానికి తిరిగి వస్తున్న క్రమంలో జి మాడుగుల మండలం పులుసు మామిడి ఘాటి వద్ద వారు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడి 9మంది గాయాలయ్యారు. పెదబయలు మండలం కొరవంగి గ్రామం నుండి కొయ్యూరు మండలానికి వెళ్లిన గిరిజనులు శనివారం రాత్రి తిరుగుప్రయాణం అయ్యారు. వారు ప్రయాణిస్తున్న ఆటో శనివారం రాత్రి జిమాడుగుల మండలం పులుసు మామిడి ఘాటి వద్ద అదుపుతప్పి బోల్తా పడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న 9మందికి తీవ్ర గాయాలు అయింది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేసి క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. క్షతగాత్రులు పాడేరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# 37వ వార్డు వాసుపల్లి ప్రచారంలో జన ప్రభంజనం



**విశాఖపట్నం,ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్:**37వ వార్డు లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచారంలో మత్స్యకారులు రెల్లి కులస్తుల మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ వార్డులో రెండోవ రోజు 37వ వార్డు బీచ్ రోడ్డు కొత్త అగ్రహారం కాలనీ నుండి ప్రచారం ప్రారంభించారు. అక్కడి నుండి భజన కోవెల, ఆస్పావ్ వీధి, రెల్లి వీధి జబ్బర్ తోట, పెయిన్ దొర పేట, గాంధీ బొమ్మ వరకు ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను పలకరిస్తూ రెండు ఓట్లను ఒకటి ఎంపీ బొత్స ఝాన్సీ కి, మరొకటి మీ వాసుపల్లికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఓటర్లను ఇన్ఫ్లెన్స్ చేసే కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైపుల అప్పారావు కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నామన్నారు.

**- ఈ వార్డు నుండి3000 మెజార్టీ సాధిస్తాం.**

**- రెల్లి కులస్తులు, మత్స్యకారుల ఆదరణకు కృతజ్ఞతలు**

**దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ కుమార్**

అలాగే 37వ వార్డుకి కనెక్టింగ్ రోడ్డు కలిగిన 30 వ వార్డులో రెల్లి కులస్తుల నివసించే ప్రాంతానికి కేవలం 6 అడుగుల ఉన్న దానిని 20 అడుగుల రోడ్డు వేయించామన్నారు. 37 వార్డులో సుమారు పది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వంలో జరిగాయన్నారు. ఇక్కడ పేద వాళ్లకు గృహాలు మంజూరు చేశామన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా మిగిలి ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ప్రముఖ సర్వే టైమ్స్ నౌ లో వైసిపి ప్రభుత్వానికి 23 ఎంపీ సీట్లు వస్తాయని చెప్పడంలో ప్రజల గుండెల్లో జగనన్న జననీరాజనాలు అంబరాన్ని అంటాయన్నారు. 175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాలు అఖండ మెజార్టీతో మళ్లీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మరో 20 ఏళ్లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ప్రచారంలో వైసిపి జిల్లా నగర వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ ఎన్నికల పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ తనదైన శైలిలో వాసుపల్లి బొత్స ఝాన్సీ లకు ఓటు వేసి గెలిపించుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలోరెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ రావు, 37వ వార్డు వైసిపి నాయకులు ధన గనగళ్ళ రామరాజు, డేవిడ్ రాజు, కోసరపు వాసు, అశోక్ ఏసు, వెంకటలక్ష్మి, పులిరాజు, ఆదిలక్ష్మి వెంకటలక్ష్మి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## టీడీపీలో సరైన గుర్తింపు లేకనే బయటకు వచ్చేశా



నర్సీపట్నం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతోనే ఆ పార్టీ నుండి బయటకు వచ్చేశానని నర్సీపట్నం దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ టీడీపీలో తనకు అన్యాయం జరిగిందని, అలాగే టీడీపీ ప్రచారంలో తనకు ప్రాధాన్యత కల్పించలేదన్నారు. పార్టీలో స్టేట్ ర్యాంక్ క్యాడర్ ఇస్తానని మోసం చేశారన్నారు. పదవుల కంటే నాకు గౌరవం ముఖ్యమని, ఎక్కడ గౌరవం ఉంటే అక్కడ ఉంటానని చెప్పారు. ఈ మేరకు ఏ పార్టీలో చేరతాననేది ఈ నెల 10వ తేదీన తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన చెప్పారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిత్యం ప్రజలతోనే ఉంటా

## పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆడారి ఆనంద్ కుమార్

**విశాఖపట్నం,ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్:** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ స్పష్టం చేసారు. నియోజకవర్గం పరిధిలోని 52, 56, 57 వార్డుల పరిధి ఆటో కార్మికులతో శనివారం ఎన్ ఏ డీ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండున్నరేళ్లగా నియోజకవర్గం ఇంచార్జి గా 220 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఏనాడూ ప్రజల ముఖం చూపించని టిడిపి ఎమ్మెల్యే గణబాబు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టారు. లోకల్.. నాన్ లోకల్ అంటున్న గణబాబు, లోకల్లో వుండి ఎప్పుడైనా నియోజకవర్గంలో తిరిగాడా అని ప్రశ్నించారు. గత 14 ఏళ్లగా డైయిరి చైర్మన్ గా ఉన్న తనకు వైసీపీ ఇంచార్జి ఇచ్చిన తరువాత ప్రజలతో మమేకం అయ్యానని అన్నారు. తాను ఉత్తరంధ్ర జిల్లాలకే లోకల్ అంటూ, దుష్ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. సొంత నిధులతో కష్టంలో ఉన్న వారిని ఆదుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. టిడ్కొ ఇల్లు పూర్తి చేసిన ఘనత తమదేనని, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి, ఎమ్మెల్యే గా విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. ఆటో కార్మికుల సంక్షేమం చుసిన ప్రభుత్వం ఒక్క



వైసీపీ అని అన్నారు. సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్ ని గెలిపించి, ఆయన సేవలను పొందాలని విజ్ఞప్తి చేసారు.డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం రావాలంటే ఆడారి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే కావాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్కొ డైరెక్టర్ కొణతాల నర్సింగారావు, వివిధ వార్డులకు సంబందించిన ముఖ్య నేతలు పాల్గొన్నారు

## ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**



పాడేరు, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేసారు. శనివారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో అమరావతి ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం రవాణాపై పత్యేక దృష్టి పెట్టి సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న వాలంటీర్ల సంఖ్య, వాలంటీర్ల రాజీనామాలు, తొలగింపులపై ఆరా తీసారు. జిల్లాలో ఎన్నికల పరిశీలకులు త్వరలో పర్యటిస్తారని చెప్పారు. జిల్లా చెక్ పోస్టులలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సెక్యూరిటీలకు ప్రభుత్వ వాహనాలు వినియోగించకూడదన్నారు. సీజర్లు, ఎంసిసి అతిక్రమణ, సీ విజిల్, పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్పై తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హ, డి. ఆర్. ఓ పద్మావతి, ఎన్డీసి పి. అంబేద్కర్, నోడల్ అధికారి సువర్ణ ఫణి తదితరులు పాల్గొన్నారు.



**దుంబ్రిగుడ,ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:-** ఆదివాసి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజ్యాంగంలో గిరిజనులు కల్పించిన హక్కులను చట్టాలను తుంగలో తొక్కి అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్న టిడిపి కూటమి బిజెపి, వైసిపి పార్టీలను ఓడించాలని అరకు పార్లమెంట్ సిపిఎం ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్స పిలుపునిచ్చారు. మండలంలోని రంగిలిసింగి పంచాయతీ కింజేరులో పంచాయతీ సిపిఎం మాజీ సర్పంచ్ పి అచ్చమ్మ , డొంబు ఆధ్వర్యంలో శనివారం సిపిఎం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామంలో ప్రచారానికి వెళ్లిన సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి అప్పల నర్సకు,అనంతగిరి జడ్పిటిసి గంగరాజుకు, అ పార్టీ నాయకులకు ఆ పంచాయతీ గిరిజనులు పూలమాలలు వేసి , గిరిజన సంప్రదాయ బద్ధంగా బియ్యంతో బొట్టు పెట్టి స్వాగతించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి బిజెపి కూటమి వైసిపి పార్టీలకు ఏజెన్సీ ప్రాంతంలో నిక్షేప్తమై ఉన్న ఖనిజ సంపదలను కొల్లగొట్టేందుకే ప్రయత్నిస్తుంటారన్నారు. గతంలో సిపిఎం పార్టీ ఎంపీల

## టీడీపీ కూటమి, వైసీపీ పార్టీలను ఓడించండి

పోరాట ఫలితంగా వచ్చిన అటవీ హక్కు చట్టానికి వ్యతిరేకంగా ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మించడానికి అటవీ ప్రాంతాన్ని బడా బాబులకు కట్టబెట్టేందుకు బిజెపి వైసిపి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి అన్నారు. ఆదివాసుల సమస్యలను పట్టించుకోకుండా దోచుకోవడం, పంచుకోవడమే ఆ పార్టీల విధానమని అటువంటి కార్పొరేట్ పార్టీలను ఎన్నికల్లో ఓటు ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం అనంతగిరి జెడ్పిటిసి ఎస్ గంగరాజు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎప్పుడు గిరిజనుల పక్షన నిరంతరం సమస్యలపై పోరాడుతూనే ఉంటుందన్నారు. జీవో నెంబర్ 3ను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర కేబినెట్ తీర్మానించిన ఇక్కడి ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీలు కనీసం నోరు మెదపడం లేదన్నారు. ఈ సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశంలో గిరిజన జడ్పిటిసి సభ్యుడుగా నిలదీస్తున్నానని స్పష్టం చేశారు. ఈ విధంగా సిపిఎం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఓటు వేసి గెలిపించినట్లయితే రాష్ట్ర చట్టసభల్లో, కేంద్ర పార్లమెంట్ లో ఆదివాసీల పక్షాన ఎంతటి వారినైనా సరే గట్టిగా నిలదీసి ప్రశ్నిస్తామన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పి బాలదేవ్, సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు, సిపిఎం మండల నాయకులు సురేష్ కుమార్, పి సత్యనారాయణ,పి తిలక్, అర్జున్, ఉప సర్పంచ్ పిదాసు, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు డాంబుదోర్, చిట్టిబాబు, మహిళా సంఘం నాయకులు పి కుమారి, కె మాలతి, పంచాయతీలోని తొమ్మిది గ్రామాల గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు

## వై వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కొట్టగుళ్లి. భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 6,మేజర్ న్యూస్ : మేజర్ న్యూస్ :రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త, పెద్దలు వై వి సుబ్బారెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి , రాష్ట్ర మెడికల్ కౌ%శీ%న్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నర్సింగరావు దంపతులు శనివారం విశాఖ ఎయిర్ పోర్టులో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా విశాఖపట్నం విచ్చేసిన నేపథ్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వై వి సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పాడేరు నియోజకవర్గం పరిశీలకులు పీలా. వెంకటలక్ష్మి కూడా ఉన్నారు.

17వ సూర్య శ్రీకాకుళం

## వైస్సార్సీపీ నుండి టీడీపీలోకి వలసలు



బుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సుమారుగా 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరా పు రామ్మోహన్ నాయుడు, మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమము బాబు పాలనతోనే సాధ్యము

**: మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపెట నియోజకవర్గం పోలాకి సారవకోట మండలాలలో బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పోలాకి మండలం గుప్పెడుపేట కోవిరిపేట, సారవకోట మండలం, మహాసింగి పంచాయితీ, మహాసింగి, కోత్తురు, పనసలోవ గ్రామంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మంచి జరుగుతుందని చంద్రబాబు విజన్‌తో అభివృద్ధి సంక్షేమము సమపాలలో తీసుకెళ్ల గల నాయకుడని సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉమ్మడి కూటమి జనసేన నాయకులు బలగ ప్రవీణ్ కుమార్, టీడీపీ రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, కత్తిరి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోద్దిన రత్నాల నాయుడు, సురవరపు తిరుపతి, బీజేపీ నాయకులు షణ్ముఖ రావు, కోనేదాల మనేమ్మ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు గురైన విద్యుత్ ట్రాన్స్ ఫారం

**- నౌపడ పుర వీధుల్లో అంధకారం**

**- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** మండలంనౌపడ గ్రామంలో గత నాలుగు రోజులుగా విద్యుత్ ట్రాన్స్ ఫారం మరమ్మతులు గురైంది. ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి ట్రాన్ఫారం పేలింది . ట్రాన్ఫర్ ఫెయిల్ అయ్యేసరికి చుట్టూ ఉన్న వీధుల్లో గృహోపకరణాలు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో నౌపడ గ్రామస్తులు విద్యుత్ అధికారులకు విషయం తెలుపగా అధికారులు వచ్చి విద్యుత్ ట్రాన్ఫర్ పనులు జరిపినట్టే జరిపి వదిలేశారు. అంతే కాకుండా గత నాలుగు రోజులు నుంచి విద్యుత్ ట్రాన్ఫారం ఒక ఫేస్ మీద నడవడంతో గ్రామంలో పుర వీధుల్లో రాత్రి వేళ వేసిన వీధి దీపాలు వేయకుండా చిమ్మ చీకట్లుగా వీధులు అందాకారంలో ఉన్నాయి. నాలుగు రోజులైనా సరే విద్యుత్ అధి కారులు , పంచాయతీ అధికారులు వీధి దీపాలు ఎలాగకపోయినా ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో చిమ్మ చీకట్లోనే స్టేట్ బ్యాంక్ జంక్షన్, అమ్మవారి జంక్షన్, ఇందిరా కాలనీ జంక్షన్, టెక్కలి వీధి జంక్షన్, వైయస్సార్ కాలనీ జంక్షన్ ,అంధకారంలో ఉన్నాయి. నౌపడ పూండి వీధి దీపాలు వెలగక మెయిన్ రోడ్డు మొత్తం అంధకారంలో ఉంది. విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ ను ఫోన్ లో సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ తో అందుబాటులో లేరు. దీనితో లైన్మెన్ ను సంప్రదించగా విద్యుత్ ట్రాన్ఫారం మరమ్మతులకు గురైందని వ త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## జై భారత్ నేషనల్ పార్టీ తోనే

# అవినీతి లేని పాలన

**- అందుకు సమర్థుడు జే డి లక్ష్మీనారాయణ**

**- టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు**



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** జై భారత నేషనల్ పార్టీ తోనే న్యాయమైన, నీతివంతమైన పాలన సాధ్యం అవుతుందని టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు అన్నారు. సంతబొమ్మాలి మండలం జగన్నాథపురం, ఎస్ బి కొత్తూరు, ఉమిలాడ పంచాయతీలలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ నీతివంతమైన ప్రజాపాలన అందించాలంటే, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత, వ్యవస్థాపకులు మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ కే సాధ్యమని అన్నారు. సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే జెడి లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధపడాలన్నారు. జై భారత్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్టు ఖరారు చేశారని, ఓటర్లందరు టార్చిలైట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. నేను ఏ పార్టీలకు, నాయకులకు సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే ప్రసక్తే లేదన్నారు. నీతి, నిజాయితీ గల జై భారత్ నేషనల్ పార్టీ విషయంలో ప్రజలు ఆలోచించాలని, ఎన్నికల ప్రచారంలో భాగంగా పరమేశ్వరరావు కి మహిళలు హారతులు ఇచ్చారు. యువకులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యువసేన, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చెయాలి

**- ప్రశాంత, స్వేచ్ఛాయుత, హింసా రహిత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పనిచేయండి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీ కానున్న నేపథ్యంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లును సాధ్యమైన త్వరగా పూర్తి చేయాలని మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పర్చాలని జిల్లా ఎన్నికల అధికారులను, పోలీస్ సూపరింటెండెంట్లను, పోలీస్ కమిషనర్లను కోరిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఎస్పి జి ఆర్ రాధిక పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫారం 6,7,8 కి సంబంధించిన వివరాలు వివరించారు, అలాగే రోజు వారి ఎంసిసి రిపోర్ట్ పంపడం జరుగుతుందని, సీజర్ బృందాల ద్వారా చేపడుతున్న చర్యలు వివరించారు. నిబంధనలు ఉల్లంగించిన ఓలెంటరీస్, ప్రభుత్వ ఉద్యోగులపై సత్వర చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సి.విజిల్ లో వచ్చిన పిర్యాదులకు సంబందించిన వివరాలు తెలియజేసారు. ఎస్పి జి.ఆర్ రాధిక మాట్లాడుతూ ఆంధ్ర– ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం అప్రమత్తంగా ప్రతి వాహనాన్ని నిశితంగా



పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే నేటికీ తనిఖీలలో పట్టుబడిన పైకం, బంగారం తదితరవివరాలు వివరించారు. జిల్లాలో ఎటువంటి పొలిటికల్ వైలెన్స్ లేవన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఎం గణపతి రావు, రిటర్నింగ్ అధికారులు ఎం నవీన్, నూరుల్ ఖమర్,భరత్ నాయక్, సి.హెచ్ రంగయా, లక్ష్మణ మూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు. ఏ.ఎస్పీ ప్రేమ్ కాజూల్, నోడల్ అధికారులు తదితరులు హాజరైయారు.

# అతి పవిత్రమైన పండగ ఈ రంజాన్

**- ఖలీల్ భాయ్ జ్ఞాపకార్థం సేమియా, పంచదార పంపిణీ**

**- హిందూ, ముస్లిం భాయ్ భాయ్**

**- ఖలీల్ భాయ్ కుమారుడు ఇమ్రాన్ బాషా**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక గూనపాలెంలో రంజాన్ పండుగ వాతావరణాన్ని తలపించిందని, ముప్పై నాలుగావ వార్డులో నివాసముంటున్న భాష బాయ్ శనివారం తెలిపారు. కులమతాలకు అతీతముగా రంజాన్ పండుగను జరుపుకుంటామని, రంజాన్ మాసం అతి పవిత్రమైనదాని, నాన్న గారు ఖలీల్ భాయ్ ని అందరూ ఆదరించిన తీరు మా కుటుంబ సభ్యులంతా జీవితంలో మర్చిపోలేమని అన్నారు. ఖలీల్ భాయ్ మనమధ్య లేకపోవటం భాధాకరమని, ఆయన లేకున్నా, ఆయన చేసిన సేవలు ద్వారా మనమద్యే ఉన్నారని, సేవలను కొనసాగించాలనుకుంటున్నామని, అందుకు మీ అందరి సహకారం కావాలాన్నారు. 33 వ వార్డ్ గత ఇంఛార్జి ఖలీల్ భాయ్



జ్ఞాపకార్థం రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా వార్డు ప్రజానీకానికి ఆయన కుమారుడు భాషా భాయ్ ఆధ్వర్యంలో సుమారు 600 మందికి సేమ్యా, పంచదార పంపిణీ చేసి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ మీ అందరి సమక్షంలో పండుగను గత రెండు రోజుల నుండి జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ భాయ్ సతిమణి జబిన బెగం, కుమారుడు ఇమ్రాన్ బాషా, కుమార్తెలు, శ్రేయోబిలాషులు సురేష్, బాబ్జీ భాయ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు అసమ్మతి నేతలను కలసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**- మద్దత్తు కోసం ముగ్గురు నేతలు ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే**

**- ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే అంగీకారం**

**కొత్తూరు, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కి గత కొంతకాలం నుంచి రాజకీయంగా దూరంగా ఉంటున్న కొత్తూరు వైసీపీ అసమ్మతి నేతలు మండల పరిషత్ మాజీ యంపిపి స్వర్గీయ గోగుల చల్లం నాయుడు తనయుడు గోగుల వరప్రసాదరావు నాయుడు, వైసీపీ నేత కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్‌లను శనివారం ఎమ్మెల్యే శాంతి కలసి మద్దత్తు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మొదట ఆమె తన అనుచరులు లో వెళ్లి పార్టీ కార్యాలయంలో గోగుల వరప్రసాదరావు ను కలిశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంలో తలెత్తిన విబేధాలతో గత రెండు సంవత్సరాలు నుండి రాజకీయంగా ఎమ్మెల్యే కు దూరంగా ఉంటున్నారు. పార్టీలో ప్రాధాన్యత ఇస్తానని, మీ నాన్న గారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు నీకు కూడా ఇస్తానని వరప్రసాదరావు తో ఎమ్మెల్యే శాంతి అన్నారు.ఆమె హామీ కి మద్దత్తు ఇస్తామన్నారు. ఆతర్వాత కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి ఇంటికి వెళ్లి సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ను కలిశారు. ఎన్నికలలో మద్దత్తును కోరగా వైసీపీకి చేస్తానని పడాల లక్ష్మరావు అన్నారు



అదేవిధంగా పారాపురం వెళ్లి జిల్లా గ్రంథాలయం మాజీ అధ్యక్షులు తోట నందకుమార్ ను ఎమ్మెల్యే శాంతి కలసి మద్దత్తు ను కోరగా మా అనుచరులు ఏ నిర్ణయం తీసుకొంటే, అదే తమ నిర్ణయమని తెలియ జేశారు.భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎమ్మెల్యే తనయుడు రెడ్డి శ్రావణ్, సిహెచ్ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, కోపరేటివ్ డైరక్టర్ గార రాజుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రుల కోసం తనయుల ప్రచారం

**- నరసన్నపేట నియోజకవర్గంలో ఇరు పార్టీల ప్రచార హెూరు**

**- అట్టహాసంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం**



**నరసన్నపేట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కుటుంబ సభ్యులు రంగంలోకి దిగారు. అధికార వైసీపీ నుండి పోటీ చేస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ కుటుంబ సభ్యులు భార్య ధర్మాన ప్రియమ్మ, కుమారులు ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు రోజుకు నాలుగు పంచాయతీలలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వైయస్సార్సీపీ గెలుపుకు తమ వంతు గట్టి ప్రయత్నాన్ని చేస్తున్నారు. గెలుపు గుర్రం ఈజీగా లేదని అర్థమైన నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో తమదైన శైలిలో ప్రచారాలు హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులను కూడా రంగంలోకి దించారు. కుమార్తె బగ్గు అర్చన, కుమారుడు సునీల్ తండ్రి గెలుపు కోసం నియోజకవర్గము చుట్టుముట్టే పనిలో ఉన్నారు. రమణమూర్తి శాసనసభ్యులుగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ నిరంతర ప్రచారం మొదలుపెట్టారు. నరసన్నపేట నియోజకవర్గంలో గెలుపు పై ఏ పార్టీకి ఆ పార్టీ



ధీమా వ్యక్తం చేస్తున్న ఓటర్ తీర్పు మాత్రం భిన్నంగా ఉండబోతుంది. సంక్షేమంపై ఆధారపడ్డ వైయస్సార్సీపి గెలుపు తనదే అన్న ధీమాతో ముందుకు సాగుతూ ఉంటే, అభివృద్ధి లేదు యువత నిర్వీర్యం అయిపోయిందని రాష్ట్రం దివాలా తీసింది అని ప్రచారం చేస్తూ టిడిపి ముందుకు సాగుతుంది. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, ప్రధాన పట్టణమైన నరసన్నపేట అభివృద్ధిపై ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధిపై తీసుకున్న చర్యలు ఏమీ లేవని, రాజుల చెరువు అభివృద్ధి, పట్టణంలో ఉన్న నిరార్ధక ఆస్తుల సంరక్షణ, పార్కుల అభివృద్ధి, సంత మార్కెట్ ప్రాంతాల అభివృద్ధి, రోడ్ల అభివృద్ధి పై దృష్టి సారించిన పరిస్థితి ఎక్కడ కానరాలేదు. అధికారంలోకి వచ్చిననాయకులు చుట్టూ కొంతారిని ఏర్పాటు చేసుకొని వారు చెప్పిందే వేదంగా నడుచుకోవడం వల్ల ప్రజలతో సత్సంబంధాలు లేకపోవడం. ఎవరొస్తే ఏముందిలే ఎన్నికల సమయంలో చూద్దాం ఆరోజు ఎవరికి నచ్చితే వారికి వేద్దాం అనే పరిస్థితిలో సామాన్య ఓటర్ ఉన్నాడు. నియోజకవర్గంలో ప్రధానమైనటువంటి సాగునీటి సమస్యను గానీ, త్రాగునీటి సమస్యపై గానీ ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం ఉపాధి కల్పించే పనులు ఒక్కటైనా నిర్వహించకపోవడం నాలుగు మండలాల సువిశాల నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరం ఉండిపోయింది. రానున్న ఎన్నికలలో ఓటర్ ఎటువంటి తీర్పు ఇవ్వబోతున్నాడు అని అధికార ప్రతిపక్షాలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. సగటు ఓటర్ మనోభావాలు అర్థమైనట్టే కనిపిస్తూ ఉన్న లో లోపల ఏమీ ఆలోచిస్తున్నారో అన్న మీమాంస నియోజకవర్గ రాజకీయ నాయకుల్లో కనబడుతుంది. నియోజకవర్గంలోనే తటస్థ ఓటర్ ఎటువైపు మొగ్గుచూపితే అటు గెలుపు తధ్యమని, చదువుకున్న నిరుద్యోగ ఉద్యోగ ఉపాధ్యాయ ఓటర్లు గెలుపు ప్రభావాన్ని నిర్ణయిస్తారని అనేక సర్వేలు గంటాపదంగా తెలియజేస్తున్నాయి.

# నౌపడలో తాగునీటి కష్టాలు

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** వేసవి ప్రారంభం లోనే నౌపడ పంచాయతీలో మంచినీటి ఎద్దడి తరుముకోస్తోంది. మండలంలో కొన్ని గ్రామాల లో పుష్కలంగా మంచినీరు అందుతున్నప్పటికీ నౌ పదాలు వేసవి ప్రారంభంలోనే కొళాయినీరు రాక తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గత నాలుగు రోజులుగా మంచినీరు రాకపోయినా పంచాయతీ వారు పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వేసవికి ముందే మంచినీటి సమస్యల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పదేపదే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ నౌపడ పంచాయతీ కార్యదర్శి ఆదిశగా దృష్టి సారించకపోవడంతో గత నాలుగు రోజులుగా మంచినీరు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసైన నీరు అందించాలని గ్రామస్తులు కోరుతు న్నారు. దీనిపై నౌపడ పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా మోటర్ మరమ్మతులకు గురి కావడంతో నీరు సరఫరా చేయలేకపోతున్నామన్నారు. మోటర్ మరమ్మతులకు పంపించామని తెలిపారు.



## ప్రజల దాహార్తిని తీర్చేవే చలివేంద్రాలు

**ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద శనివారం చలివేంద్రాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్త య్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని, మజ్జిగను అందించనున్నట్లు తెలిపారు. ప్రతీ ఏడాది ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ఈ ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. జిల్లాలో ఎండలు బాగా పెరుగుతున్న దష్ట్యా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటకు వచ్చేటప్పుడు తలపై టోపీ ధరించి లేకుంటే గొడుగు పట్టుకుని వెళ్లాలని చెప్పారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న శిరీష



పలాస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ళు పేటలో కూటమి అభ్యర్థి గౌతు శిరీష ఇంటింటా ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాలి. పలాస లో అందరూ సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. మత్స్యకారులకు వేట నిషేధం సమయం లో మత్స్యకార భృతి అందకుండా చేసిన వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఓ మత్స్యకారుడు శిరీషతో మాట్లాడుతూ తెలుగు దేశం హయాం లో నే మాకు సబ్సిడీ మీద వలలు, బోటులు ఇచ్చారు. వైసిపి వచ్చాక ఒక్క వల కూడా ఇవ్వలేదని వాపోయారు. మా మత్స్యకార మంత్రి అయ్యికుడా మాకు సహకరించలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు , కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు పోల్గొన్నారు.

## నిరుపేద శ్రీశయన కుటుంబానికి ఆర్థిక చేయూత

**జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘ సభ్యుల సహకారం**



**శ్రీకాకుళం, ఏప్రిల 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండల పెదలో నివాసం ఉంటూ మన శ్రీశయన సంగీయులు బజన బృందం లో డోలక్ ఆర్టిస్ట్ మగ్రి రమేష్ ఇటీవల మరణించడం వల్ల జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయదలచి సంఘ సభ్యులు తమవంతుగా సేకరించిన ఆర్థిక సహాయాన్ని రమేష్ కుటుంబ సభ్యులకు జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘం తరుపునుండి అందజేయడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులకు ముంగి సాంబమూర్తి, మండల మన్మధరావు, యమ్ యల్ బి శాస్త్రి, గూరు జగదీష్ (అబ్బు), దండాశి జ్యోతి భాస్కర్, బంటుపల్లి కోటేశ్వరరావు, సొంగల ఈశ్వరరావు, పోలాకి చిన్నారావు, పాలకొండ వెంకటరమణారావు, డొంకాన అసిరినాయుడు, దొండపాటి రమేష్ లొట్ల వెంకటరమణ, సొంగల చిన్నగనేష్, లావేటి హేమశుందర్,బుంగ పైడియ్య, తామరపల్లి ఉమామహేశ్వర రావు, ఇర్రి అచ్చన్న, జాక శ్యామసుందర్, పాలకొండ అప్పారావు, బొబ్బాది వరప్రసాద్ లు తమవంతుగా సుమారు పదివేల రూపాయలు ఆర్థిక సహాయ నామ చేశారు.

## ప్రాణదాతలకు మా పాదాభివందనాలు



**శ్రీకాకుళం, ఏప్రిల 6, మేజర్‌న్యూస్:** రక్త సేవలో మమకూడా బాగ సౌమ్యుల వ్వటం ఆనందంగా వుందని, శ్రీకాకుళం నగరంలో రక్త కొరత ఎక్కువగా ఉందని, ఎక్కడ చూసిన రక్తం అవసరమనే సమాచారాన్ని చూస్తున్నామని, మండు టెండలను దృష్టిలో పెట్టుకొని పది మంది ప్రాణాలు కాపాడాలనే ముఖ్య ఉద్దేశంతో తలపెట్టిన ఈ మెగా రక్త దాన శిబిరంలో మా సంస్థ పద్మపూజిత ఆటో ఫైనాన్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మా ఉద్యుగులంతా ఏకమై ఈ మహోత్తర కార్యక్రమానికి పూనుకుంటామని, అందులో భాగంగా శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో సుమారు నూటఇరవై మంది ఉద్యోగులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, డైరెక్టర్ ఫణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తపు బొట్టుని దానం చేసిన ప్రతీ ఒక్క ప్రాణదాతలకు మా పాదాభివందనాలన్నారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పి. రజనీకాంత్, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన రావు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగులంతా ఏకమై స్వచ్ఛందంగా రక్త దానం చెయ్యటం హర్షణీయమని, యువత అపోహాలు వీడి రక్త దానం చెయ్యాలని , రక్త కొరత లేని జిల్లాగా శ్రీకాకుళం ఉండాలని అందుకు ప్రతీ ఒక్కరి పాత్ర అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మపూజిత ఆటో ఫైనాన్స్ కలక్షన్ మేనేజర్ ఆనంద్ గౌడ్, సేల్స్ క్లస్టర్ వెంకటేష్, కృష్ణ, క్యాషియర్ హరి, కృష్ణ, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, కలక్షన్ అసిస్టెంట్స్, కన్సల్టెన్సీ మేనేజర్లు, సేల్స్ మెన్స్, రెడ్ క్రాస్ ప్రతినిధులు జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకీ చైతన్య, శాశ్వత సభ్యులు చిన్మయ రావు, నంది ఉమా శంకర్, జగదీశ్, ఐ టెక్నీషియన్ సుజాత, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది

### మాజీ మంత్రి కోండ్రు

**రేగిడి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ అన్నారు.మండలం తాటిపాడు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.పూలవర్షం కురిపించి మహిళలు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్ పథకాలు బీసీ డిక్లరేషన్ పై ప్రజలకు వివరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం “జయహో బీసీ” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ యువత భవిష్యత్తు పై జగన్ దెబ్బకొట్టాడని, యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి జగన్ కోరుకుంటే యువత భవితకు బాబు హామీ ఇస్తున్నారన్నారు. యువత భవిత మన బాబు బాధ్యత,యువత అంతా కలిసి చంద్రబాబు నాయుడు తో కలిసి రావాలన్నారు.రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్ చంద్రబాబుతో సాధ్యం అని అన్నారు.ఎన్నో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించిందని,ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి.ఐదేళ్లలో టీడీపీ సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేసింది.నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయిన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయి.తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తమన్నారు..ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందజేస్తాం.దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు రూ. ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుంది.బీసీ వర్గాలకు 50 ఏళ్ల నుంచి పింఛన్ అందజేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మాజీ జడ్పీటీసీ ఎం ఉషారాణి, తూర్పు కాపు సంఘం రాష్ట్ర డైరెక్టర్ కర్నేన మహేశ్వర రావు, నాయకులు గేదెల బాలమురళి, పాలూరి రామినాయుడు, గురాన రమేష్ ,శాసపు గోవింద నాయుడు, చల్ల భుజంగరావు, వావిలపల్లి నాగభూషణం,పైల వినయ్,వి.క్రాంతి కుమార్, రాధాకృష్ణ, బాలి రామినాయుడు, ధనుంజయ్ రాజాం మండల నాయకులు గురాన నారాయణరావు,వంగా వెంకటరమణ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలి



**మాడుగుల, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాడుగుల నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. శనివారం మండలం కింతలి గ్రామంలో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలతో అనకాపల్లి ఎంపీ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ సోదరుడు సురేష్‌తో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. సీఎం జగన్ అరాచక పాలన అంతమొందించి ప్రజలను కాపాడేందుకే మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. రానున్న ఎన్నికలలో మాడుగుల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పైలా ప్రసాద్‌రావును అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, మైచర్ల సన్యాసిరావు, పుప్పాల రమేష్, ఉండూరు రాజు, మట్టా కొండబాబు, తాళపురెడ్డి ఎల్లయ్య దొర, దాసరి అచ్యుతరావు, తాటికొండ రామకృష్ణ, పలువురు టిడిపి, బిజెపి, జనసేన, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నష్టపోయిన జీడి రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**వంగర, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ నుండి,సాలూరు వరకు ఉన్న అటవీ ప్రాంతం మొత్తం నూటికి 85% జీడి పంట ఆదాయం పైనే గిరిజన రైతులు బతుకుతున్నారని, ఈ ఏడాది పూత తదసలో తేనె మంచు పడి,అగ్గితెగులు సోకి పంట తీవ్రంగా నష్టపోతుందని,పెట్టిన పెట్టుబడి రాక గిరిజన జీడిరైతులునష్టపోతుజిన్నారనీ,వీరిని ప్రభుం ఆదుకోవాలనిరాష్ట్ర రైతు సంఘంజిల్లాప్రధాన కార్యదర్శి బుడితిఅప్పలనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.శనివారంనాడు ఆయన పాలకొండ మండలంలో గల పలుజీడి మామిడితోట లను గిరిజన రైతులతో సహా ఆయనపరిశీలించారు.అనంతరం పోన్ లో విలేఖర్లకు ఈవిషయాన్నితెలియజేశారు.గిరిజన రైతులకువీటితో జీవనాధారం ముడిపడి ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పంటపూత దశలో ఉన్నసమయంలో తేనెమంచు పడి అగ్గి తెగులు సోకి పంట తీవ్రంగా నష్టపోతుందని పెట్టిన పెట్టుబడి తిరిగి రావడం లేదని, వరి వాణిజ్య పంటలకు నష్టం జరిగి తగిన దిగుబడులు రాని సమయంలో రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ విధంగా అయితే పరిహారం ఇచ్చిఆదుకుంటుందో, అదే పద్ధతుల్లోనే జీడి మామిడి తోటల పంట రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కానీ పాలకపక్షాలు ఉదాసీనంగా వ్యవహరించడంతో ప్రధానంగా గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రైతులకు న్యాయంచేయక పోతే తీవ్ర నష్టాల పాలైన రైతు తులకోసంరానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు.జీడిపంట నష్టపోయిన తోటలు పరిశీలన చేసి ఆ రైతులతో మాట్లాడుతూ గిరిజన రైతులను ఆదుకునేందుకు ఈకార్యక్రమం రూపొందిస్తున్నట్లుగా తెలిపారు.గతనాలుగు సంవత్సరాలుగా సంక్రాంతి పండుగ ముందు పువ్వు పూతతో ఉన్న సమయంలో తేనె మంచుపడి పువ్వు,పూత పూర్తిగా మాడిపోయి పంట దిగుబడిలో గణనీయమైన నష్ట ప్రభావం చూపిస్తుందనీ, దీనికి తోడు అగ్గి తెగులు కూడా తోడై పూర్తిగా పంట నష్టం జరుగుతుందన్నారు. దీనిపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన రైతుల జీవనోపాధికి వారి కుటుంబ అవసరాలు,ఆరోగ్యం చదువు తదితర అవసరాలు తీర్చుకొనే వెసల బాటు లేకపోవడంతో అప్పులు పాలు అవుతున్నామని, జీడిపంట పండిన పండకపోయిన తోట లోపల ఉన్న తుప్పలు,డొంకలను తొలగించి నున్నగా చేయటానికి ఎకరా తోటకు సుమారు 40 మంది కూలీలు పెట్టి బాగు చేయటానికి సుమారు 15 వేల రూపాయలకు ఖర్చు చేయాల్సి వస్తుందని, అంతేకాకుండా ఇదే పనిగా మూడు నెలలుగా కుటుంబం యావత్తు ఆధారపడి జీడి తోటను బాగు చేస్తామని తీర పంట సరిగా రాకపోవడంతో కుటుంబం వీదిలో పడుతుందని పాలకొండ మండలం అక్కిరాజుపేట, వెం కట్రాయనవలస, బర్నా, సీతంపేట, తదితర గ్రామ గిరిజనులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజన రైతుల ప్రధాన జీవనాధారం జీడి మామిడి పంటలకు అడ్డంకుగా ఉన్న తేనె మంచు, అగ్ని తెగులునివారణకు సస్యరక్షణకు వేలాది ఎకరాలుగా ఉన్న జీడి తోటలపై డ్రోన్ సహాయంతో మందుల పిచికారి చేసి పంటలను కాపాడాల్సిన బాధ్యత, గిరిజన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని దీనిపై ఒత్తిడి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లాలోని గిరిజన రైతులతో కార్యక్రమాలు చేపడతామని సంఘం జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు వారికి హామీ ఇచ్చారు.పంట నష్టం జరిగిన జీడి తోటలను పరిశీలన చేస్తున్న కార్యక్రమంలో బిడ్డిక సత్యం,సరోజనమ్మ,చిన్నమ్మలు నారాయణరావు, భీమలింగం తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలు



**బొబ్బిలి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండలం నాయుడువలస పంచాయితీకి సంబంధించి నాయుడువలస మరియు కొండపాలవలస గ్రామాల నుండి సుమారు 60 కుటుంబాలు కొండపాలవలస గ్రామం ప్రస్తుత వైసిపి ఉపసర్పంచ్ లెంక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బేబీ నాయనా సమక్షంలో శనివారం చేరారు. అనంతరం నేడు బొబ్బిలి కోటలోకి వచ్చి నియోజకవర్గ శ్రీ బేబినాయన సమక్షంలో విజయనగరం పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు మడక.తిరుపతినాయుడు, విజయనగరం పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు.తిరుపతి రావు గార్ల ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీ లోకి రావడం జరిగింది. వీరందరికీ గౌరవ శ్రీ బేబినాయన తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో లెంక.శ్రీనివాసరావు (ఉప-సర్పంచ్), లెంక. నాగభూషణ్, సత్యం, అప్పలస్వామ, వెంకటరమణ, ధనుంజయ్, శివ, లెంక.సూర్యనారాయణ, గర్భాపు.అప్పలనాయుడు, హరీష్జలగాపు భాను తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు సిద్ధంగా ఉండాలి

### - ఎంపిపి లక్ష్మీ
### - విద్యుత్ అధికారులు పనితీరు పై సభ్యులు అసహనం



**బొబ్బిలి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి అధికారులు సిద్ధం గా ఉండాలని ఎంపిపి శంభంగి లక్ష్మీ అధికారులు ను ఆదేశించారు.ఈ మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నాయని ప్రజలకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. క్రాస్ ప్రోగ్రాం ద్వారా అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. ఎంపిడిఓ పి. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు కోడ్ ఉన్నందున కొత్తగా ఎలాంటి పనులు చేపట్టవద్దని సభ్యులు కు పలు సూచనలు చేశారు.అనంతరం త్రాగు,సాగు, ఉపాధి, విద్యుత్ సమస్యలపై వాడిగా వేడిగా చర్చలు జరిగాయి. ముఖ్యంగా విద్యుత్ అధికారులు పై పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమావేశంలో సమస్యలను పరిష్కరించాలని కోరిన చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. దీనిపై ఎంపిడిఓ రవికుమార్ మాట్లాడుతూ శివడవలస గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధించిన విద్యుత్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అరసాడ శంకరరావు, పలువురు ఎంపిటిసి, సర్పంచ్, అధికారులు పాల్గొన్నారు.

## సూర్య విజయనగరం

## 1000 లీటర్లు బెల్లం ఉట ధ్వంసం



**రామభద్రపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చందాపురం గ్రామం శీవారులో శనివారం పోలీసులు జరిపిన దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లం ఉట ద్వంసంచేసినట్టు ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు నాటు సారు తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన ఈ ఉటలను ద్వసం చేశామని తెలిపారు ఈ ప్రాం తాల్లో నాటు సారు తయారు చేసిన అమ్మకాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఐ హెచ్చరించారు దాడుల్లో స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఇబి సిఐ



**బొబ్బిలి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** అక్రమంగా మద్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఇబి సిఐ బి వి మురళీధరరావు హెచ్చరించారు.ఈ మేరకు బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వారు శనివారం బాడంగి మండలం, గొల్లది గ్రామంలో జరిపిన దాడులలో వక వ్యక్తి మోర్చా ఆనందరావు 104 మద్యం సీసలు మోటారు సైకి ల్ పై. తీసుకెళ్తూ పట్టుకునామని తెలిపారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరై పరిచి, రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్ వి రామారావు, ఎల్.తిరుపతిరావు, సిబ్బంధి హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.

## గ్యాస్ పేలుడులో గాయపడిన బాలిక వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

### : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** లక్కవరపుకోట మండలకేంద్రం లో గత ఏడాది 19 11 23వ గవరవీధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ఐదుగురు కాలిపోగా అందులో నలుగురు మరణించారు ఇంకా బ్రతికి ఉన్న తామ రా పల్లి వెంకటలక్ష్మి మనుమరాలు కోడుకు కుమార్తె అయిన తామరపల్లి ప్రవని కాలిన గాయాలతో ఉంది అప్పటి నుంచి విశాఖ పట్టణం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ వుంది ఆ బాలికకు ప్లాస్టిక్ సర్జరీ చేసి వైద్యులు ఇంటికి పంపించారు ఆ అమ్మాయికి ప్రతిరోజు మందులు నిమిత్తము డ్రెస్సింగ్ నిమిత్తము 1500 రూపాయల ఖర్చు అవుతుంది ఖర్చు భరించలేక చాలా ఇబ్బందులు పడుతున్నాము అని శృంగవరపుకోట శాసన సభ్యురాలుగా పోటీ చేస్తున్న మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి కుటుంబసభ్యులు శనివార కలవడం జరిగినది అమ్మాయి హాస్పిటల్ ఖర్చులు మందుల నిమిత్తము 25 వేల రూపాయలు ఇస్తాము కోళ్ల లలిత కుమారి ఇస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో కోళ్ల రాంప్రసాద్ సిఐటియు మండల అధ్యక్షులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తరని వెంకటరమణ జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ తరిణి శ్రీను పి రామబ్రహ్మం ఏ ముత్యాలు టి మల్లేశ్వరరావు ఆర్ రాజ విశ్వబ్రాహ్మణ సంఘం నుండి సుమారు 30 మంది పాల్గొన్నారు.

## సూర్య పార్వతీపురం

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

### కలెక్టర్లు, ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట ఎన్నికల అధికారి




**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** రానున్న సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరిగేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కోరారు. శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పరిధిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను ఉపేక్షించరాదని నిబంధనలు అమలకు పక్కా కార్యాచరణతో అధికారులు ముందుకు పోవాలని పక్షపాత ధోరణి లేకుండా సమన్యాయం నిబంధనల అమలు జిల్లాలో జరిగే విధంగా కలెక్టర్ ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి మద్యం ధనము ఉచితాల అక్రమ రవాణాపై మరింత నిఘా పెంచాలని అన్నారు. సరిహద్దు రాష్ట్రాల జిల్లాల చెక్పోస్టుల్లో నిఘా వ్యవస్థ కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను పంపిందని కేంద్ర ఎన్నికల కమిషనర్ దిశ నిర్దేశంలో వారు పనిచేస్తారని రాష్ట్రంలో ఎక్కడ లోటుపాట్లకు తావు లేకుండా ముందుకు పోవాలని సూచించారు. ముఖ్యంగా జప్తు సమయంలో సాధారణ పౌరులు వ్యాపారుల పట్ల జాగ్రత్త పడాలని ఆచి చూచి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. నగదు కేసులపై 24 గంటల్లోగా విచారణ ముగించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీడియో సమావేశంలో జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ కోనల్లో అభివృద్ధి వెలుగులు

### - డిప్యూటీ సీఎం పీడిక రాజన్న కృషి
### -పేద ప్రజల అభ్యున్నతే నా ఎజెండా



**పాచిపెంట, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్:** పాచిపెంట మండలంలో కొండ కోనల్లో అభివృద్ధి వెలుగులు వెదజల్లుతున్నాయంటే అంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర కృషి నని చెప్పవచ్చును. మండలంలో సుమారు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే ఆ ఘనత ఆ ఒక్క సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర చలువని చెప్పవచ్చును. ఎల్లప్పుడూ పేద ప్రజల అభ్యున్నతే నా ఎజెండా అంటూ పట్టు వదలని విక్రమార్కుడు వలె సాలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేసిన మహానేత పీడిక రాజన్న. నీలమ్మ వలస నుండి గుమ్మడిగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణం, మాతుమూరు నుండి తాడూరు వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు బీటీ రోడ్డు నిర్మాణం, నందెడ వలస జంక్షన్ నుండి కొండమోసూరు బీటీ రోడ్డు నిర్మాణం, నందేడ వలస జంక్షన్ నుండి కేరంగి వరకు వీటి రోడ్డు నిర్మాణం, సాలూరు మోసూరు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం, పికోనవలస పాచిపెంట గ్రామాల మధ్య పోతుల గెడ్డపై బ్రిడ్జి నిర్మాణం, పద్మాపురం ఈతమానవలస గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం, ఆలూరు నుండి మోదిగ వరకు బీటీ రోడ్డు నిర్మాణం, కొంతాం బడే వలస నుండి బంగారు గుడ్డి వరకు బ్రిడ్జి నిర్మాణం తో పాటు బీటీ రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో ఎన్నో అభివృద్ధి పనులతో పాటు గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేందుకు మౌలిక సదుపాయాల లో భాగంగా నాడు నేడు భాగంగా పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు భవనాలు రూపుదిద్దుకున్నాయి. మండలంలో ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను చూసి సంక్షేమ పాలనను మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేయాలని అలాగే సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పీడిక రాజన్న దొరను మరొకసారి ఆశీర్వదించి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించే విధంగా మండలంలో గిరిజనులు మరియు గిరిజనేతరలు దీవించే విధంగా అందరి దగ్గర మన్ననలు పొందారు.

## ఎఫ్ ఎస్ టి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పటిష్టంగా నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. నాలుగు నియోజక వర్గాలలో 48 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 36 స్టాటిక్ సర్వేలియన్స్ బృందాలు, 16 వీడియో సర్వేలియన్స్ బృందాలు, 4 వీడియో వ్యూయింగ్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాల పనితీరు కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రజలు సమాచారాన్ని 1950 టోల్ ఫ్రీ నంబరుతో సహా సి విజిల్, ఆన్ లైన్ పిర్యాదుల విభాగంలో సైతం అందించవచ్చు అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తమ తనిఖీలు ముమ్మరం చేయాలని, ఎన్నికల ప్రలోభాలకు సంబంధించి ఎటువంటి రవాణా జరుగుతున్నా, కార్యకలాపాలు సాగుతున్న నిర్ణీత సమయంలో తనిఖీలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సి విజిల్ పిర్యాదులు పరిష్కారంలో మరింత వేగాన్ని పెంచాలని ఆయన స్పష్టం చేశారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద వెబ్ కాస్టింగ్ విధిగా చేయాలని ఆయన ఆదేశించారు. అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద గట్టి నిఘా ఉండాలని, మద్యం, గంజాయి, ఇతర సామగ్రి రవాణాకు అవకాశం ఉందని ఆయన సూచించారు. ప్రచారాలకు రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజక్టు అధికారి మరియు సాలూరు శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి. విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, నోడల్ అధికారులు – జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, సహాయ పోస్టల్ సూపరింటెండెంట్ ఇమంది మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ పవనాలు

### - రాష్టానికి సమర్థవంతమైన నాయకుడు జగన్
### - వచ్చే ఎన్నికల్లో కూటమికి ఓటుతో బుద్ధి చెప్పండి

**పాచిపెంట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ పవనాలు జోరుగా వేస్తున్నాయని, మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, మీరంతా ఆయనను ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. శనివారం నాడు మండల కేంద్రమైన పాచిపెంటలో వైయస్సార్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో దూసుకెళ్లిపోతున్నారు. ఆయన కోసం కొంతమంది ఏదో చెప్పాలని వృద్ధులు, వికలాంగులు, విడోలు నుంచి ఆయనకు వేదనలు.. రోదనలు వినిపించారు. మాకు ఇంటింటికి తీసుకొచ్చి పెన్షన్లు అందజేయాలని, పాత పద్ధతే నడిపించాలని కోరారు. వారి ఆవేదన విని ఆయన స్పందించి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీరు అనుకున్న విధంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పింఛనుదారులు కష్టాలు వర్ణణా తీతం. డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తుంటే., గ్రామానికి చెందిన కొంతమంది పెన్సన్దారులు ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగు దేశం నాయకులు చంద్రబాబు నాయుడు, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ చేసిన కుట్ర వలన నేడు ముసలివారంతా నరకం అనుభవిస్తున్నా రని, పెన్షన్ తీసుకోవాలంటే ఇంకెన్ని కష్టాలు పడాలో ఊహించుకుంటేనే భయం వేస్తుందని డిప్యూటీ సీఎం ముందు ఆవేదన చెందారు. మేమంతా గతంలో ఏ పార్టీకి చెందిన వారిమైనా కూటమి నాయుకులు కుట్రకు బలయ్యామని ఇక మాలో మార్పు వచ్చిందని రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డికే ఓటు వేస్తామని వెల్లడించారు. వారి ఆవేదన చూసి, వారి మాటలు విని కూటమి నాయకుల కుట్రకు బలైన మీరంతా మీ ఓటుతోనే వారికి బుద్ధి చెప్పాలని వై ఎస్ ఆర్ పార్టీని మరల గెలిపించాలని అప్పుడే మనమంతా హాయిగా సమాజంలో బ్రతకగలమని వారికి డిప్యూటీ సీఎం రాజన్న దొర నచ్చ జెప్పారు. మీ కష్టాలు కల్లారా చూసానని మరి కొన్ని రోజులు ఓపిక పడితే మరలా మన పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఈ ఇబ్బందులు రానివ్వకుండా చూసుకుంటామని ఆయన ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. పాచిపెంట గ్రామం ఎగువవీధి బీసీ కాలనీ వెళ్లగా అక్కడ మహిళలంతా కలిసి ఆయనకు స్వాగతం పలికారు. వైస్ ఎంపీపీ నారాయణమ్మ ఆమెహారతులు ఇచ్చి ఆయనకు సత్కరించారు. నాకు పెన్షన్ ఎవరు తెచ్చి ఇస్తారని ఇంతకుముందు వాలంటీర్లు ఉండేవారిని వారు ఇంటికి తెచ్చేవారని ఇప్పుడు ఎలా అని ఆమె డిప్యూటీ సీఎంను కొంతమంది ప్రశ్నించారు. ఆయన వెంటనే ఆమె ఆవేదనకు మనస్థాపం చెంది తెలుగుదేశం నాయకులు చంద్రబాబు కారణంగానే మీరు ఈరోజు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆమెకు తెలియజేశారు. మాకు ఇబ్బందులుకు గురిచేసిన ఆ పార్టీకి మేము ఓటు వేయమని, మీకే మేము ఓటు వేస్తామని ఆమె రాజన్న దొర కు హామీ ఇచ్చారు. అలాగే పాంచాలి గ్రామంలో రాజన్నదొర ప్రచారంకు మంచి ఆదరణ లభించింది.మరి కొంతమంది హారతులు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో మరల మీదే గెలుపని దీవించారు. ఆయన వెంట కొంతమంది వైసీపీ నాయకులు కదిలివచ్చారు .గతంలో లేని విధంగా గ్రామంలో ఆయనకు ప్రజలు భ్రహ్మరథం పట్టారు. ప్రజలు వైసీపీ నాయకులకు బ్రహ్మరథం పడితే.. తెలుగుదేశం నాయకులుకు శాపణార్థాలు పెడుతున్నారు. వైయస్సార్ పార్టీ ప్రచార కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు ముత్యాల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జి, చినబాబు, వైస్ ఎంపీపీ ఎం నారాయణమ్మ,కొటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు,మీసాల చంటి,పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

## ప్రత్యర్థి గుండెల్లో గుబులు పుట్టేలా ప్రచారంలో దూసుకుపోతున్న వంశీకృష్ణ



విశాఖపట్నం, ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్:దక్షిణ నియోజకవర్గం పరిధి 27వ వార్డులో వంశీకృష్ణకు శనివారం అడుగడుగునా జనం నీరాజనాల పలికారు. స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి వంశీకృష్ణకు సంఘీభావం ప్రకటించి తమ మద్దతు తెలిపారు.వంశీకృష్ణకి అడుగున హారతులు పడుతూ పూల వర్షంతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ దుష్ట పాలన అంతమయ్యే రోజు త్వరలో వస్తుందని వంశీకృష్ణ వివరించారు.ఈ ప్రచార కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, 27వ వార్డు టిడిపి కార్పొరేటర్ గొలగాని వీరారావు, 27వ వార్డు జనసేన అధ్యక్షులు సురేష్ బాబు , బిజెపి నాయకులు కారాల మహేష్, జనసేన సౌత్ సమన్వయకర్త శివప్రసాద్ రెడ్డి , సౌత్ నియోజకవర్గం లో ఉన్న తెలుగుదేశం , జనసేన వార్డు ప్రెసిడెంట్లు బిజెపి నాయకులు మరియు తెలుగుదేశం, జనసేన , బిజెపి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం ఉగాది పురస్కారాలు



విశాఖపట్నం, ఏప్రిల్ 6 మేజర్‌న్యూస్:గో ఆధారిత ప్రకృతి వ్యవసాయమును ప్రోత్సహించడానికి ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పేర్కొన్నారు. ఈమేరకు శనవారం ఉద శివాజీ పాలెం లోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అందరికీ హృదయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నామన్నారు. భారతీయ విద్యా కేంద్రం, జూనియర్ కాలేజీ , విశాలాక్షి నగర్, విశాఖపట్నంలో 7 ఏప్రిల్ (ఆదివారం) సాయంత్రం 4 గంటల నుండి 6:30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రైతులు, పర్యావరణ ప్రేమికులు, భూమి గురించి పనిచేసే కార్యాకర్తలు, సమాజ శ్రేయోభిలాషులు ఒక వేదిక మీదకు చేర్చాలని ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, విశాఖపట్నం సంకల్పించిందన్నారు. కావున ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమంనకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సాయిబాబు, మురళీధర్, అశోక్ బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వైసీపీని గెలిపించండి

### యలమంచిలి చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి



విశాఖపట్నం, ఏప్రిల్ 6 , మేజర్‌న్యూస్: ప్రజల ప్రభుత్వం వైసీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సహకరించాలని, ఫ్యాన్య గుర్తుకు ఓటు వేసి గెలియించాలని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి ఆకాంక్షించారు. 59 వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో అజంతా కాలనీ, జనతా కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, శ్రీహరిపురం, జవహర్ నగర్ ప్రాంతాల్లో లివైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ తరపున ఆయన సోదరి, ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ని పిల్లా రమా కుమారి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన రమా కుమారి, ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమార్ ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని గుర్తు చేసారు. ప్రజలకు మేలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మళ్ళీ అధికారం వచ్చే విధంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

## కేజీహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించిన వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, ఏప్రిల్ 6 , మేజర్‌న్యూస్: బోటు ప్రమాదంలో తీవ్ర గాయాలతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను దక్షిణ నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తమవంతు సహకారం వుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పెద్దలు పాల్గొన్నారు. అనంతరం ఉషా హాస్పిటల్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు

# సుపరిపాలనకే ఓటెయ్యండి

### ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని వర్గాలకు అండగా ఉంటా
### పశ్చిమ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



విశాఖపట్నం, ఏప్రిల్ 6 : సుపరిపాలన అందిస్తున్న వైసీపీ కి ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆడారి ఆనంద్ కుమార్ ఓటర్లను కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవుపలికారు. 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా, వార్డ్ ప్రెసిడెంట్ వాసులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిని అరెస్ట్ చేస్తామని, ఉగ్రవాదులని పేర్కొంటుండడం దారుణమన్నారు. గత రెండున్నారేళ్లగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని ఆకాంక్షించారు. రోడ్లు, కాలువల నిర్మాణంతో పాటు తాగునీటీ కష్టాలు లేకుండా చర్యలు తీసుకున్నమన్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తామని వివరించారు.

58 వార్డ్‌లో..

శ్రీహరిపురం, రామ్ నగర్ యూత్ తో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆడారి మాట్లాడారు. యువత ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యువతంతా వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, సచివాలయాలు ఏర్పాటు చేసి, ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని గుర్తు చేసారు. జాబ్ మేళాల ద్వారా ఇప్పటికే అనేకమందికి యువతకు ఉద్యోగ అవకాశాలు రాష్ట్రప్రభుత్వం కల్పించిందని, మరోసారి వైసీపీ ప్రభత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### సీజర్స్ పై మరింత దృష్టి సారించాలి
### జిల్లా కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశించిన సీఈఓ ముఖేష్ కుమార్ మీనా



విశాఖపట్నం, ఏప్రిల్ 06 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అవసరమైన ముందస్తు ఏర్పాట్లను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశించారు. అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి పెండింగ్ ఫారాలు,సీజర్స్,ఎంసిసి అతిక్రమణ, సీ-విజిల్, పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం సమీక్షించారు.ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ.మల్లిఖార్జున, ఎంసిసి జిల్లా నోడల్ అధికారి మరియు జీవిఎంసి కమిషనర్ సీఎం. సాయి కాంత్ వర్మ, జీవీఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిపెండింగ్ ఫారాలు, సీజర్స్, ఎంసిసి అతిక్రమణ, సీ-విజిల్, పోలింగ్ స్టేషన్ల మ్యాపింగ్ తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో సీజర్స్ తక్కువగా ఉన్నాయని,వాటిపై అధికారులు మరింత ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, మద్యం,నగదు,ఉచితాల అక్రమ రవాణాపై పటిష్ట మైన నిఘా ఉంచాలని,రాష్ట్రాల సరిహద్దులు,జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. జప్తు సందర్భంలో వ్యాపారులు, సాదారణ పౌరులను ఆచితూచి అడుగులు వేయాలని, వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని తెలిపారు. ఇంటింటి ప్రచారం కోసం రాజకీయ పక్షాలు ఖచ్చితంగా అనుమతులు పొందాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రిటర్నింగ్ అధికారులుడి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర్ రెడ్డి, పి.శేష శైలజ, డి.లక్ష్మారెడ్డి,డి.అఖిల,టి. సీతారామమూర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సీతారాంను పరామర్శించిన అవంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ :మాజీ యంయల్ఏ కర్రి సీతారాం కొద్దిరోజులు గా అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని తన స్వగృహంలో విశ్రాంతి పొందుకొంటున్న తరుణంలో శనివారం ఆయనను కలిసి పరామర్శించి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

# నర్సీపట్నంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా

### కూటమి బిజెపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ : తాను ఎంపీగా గెలిచిన వెంటనే కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి నర్సీపట్నం ప్రాంతంలో పరిశ్రమలు స్థాపిస్తానని అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు.శనివారం నర్సీపట్నం కృష్ణా ప్యాలెస్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యన్నపాత్రుడు సుధీర్ఘ అనుభవమున్న రాజకీయ నాయకుడని, ఎమ్మెల్యేగా ఆయన భారీ మెజారిటీతో గెలుచి ఖచ్చితంగా మంత్రి అవుతారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 266 బిజెపి బూత్ కమిటీ సభ్యులు ఉన్నారని వారందరూ రేపటి నుండే ఎన్నికల కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు. మూడు పార్టీల నుండి కమిటీలు వేసుకొని ముఖ్యంగా అభ్యర్థుల గుర్తులను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. అయ్యన్నపాత్రుడు మంత్రిగా, తాను ఎంపీగా, ప్రధానమంత్రి ఆశీస్సులు ఉంటే వీలైతే కేంద్రమంత్రిగా ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయవచ్చన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పుడు ఈ ప్రాంతంలో బ్రాండిక్స్ పరిశ్రమ వచ్చిందని అక్కడ 25 వేల మంది మహిళలకు ఉపాధి అవకాశా లభించాయన్నారు. అటువంటి పరిశ్రమను నర్సీపట్నంలో కూడా తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు ఒకేసారి రావడంతో పార్టీ గుర్తులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను జగన్మోహన్ రెడ్డి లేబిల్ అంటించుకుని తాను ఇచ్చినట్లుగా ప్రచారం చేసుకున్నారన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ వెనకడుగు వేసే మనిషి కాదని , సత్తా ఉన్న నాయకుడు అన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీగా సీఎం రమేష్ ను, ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించడానికి మూడు పార్టీలు ఒకే కుటుంబంలా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బివిఎస్ వర్మ, నియోజకవర్గ కన్వీనర్ తమరాన ఎర్రం నాయుడు , రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ్ మూర్తి, పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

### -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ రాష్ట్ర ఎన్నికల అధికారి సూచించిన ప్రకారం పారదర్శక మరియు నిస్పక్షపాత ఎన్నికల నిర్వహణ దిశగా కార్యకలాపాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికలపై నిర్వహించిన సమావేశం నిర్వహించారు. అంతకు ముందుగా కార్యాలయంలో ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న చర్యలను, నిర్వహిస్తున్న విధులను రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు ఎస్.పి లను అడిగి తెలుసుకుని తగు సూచనలిచ్చారు. జిల్లా లో ఇంతవరకు ఫార్మ్ డిస్పోసల్ , ఎంసిఎంసి రిపోర్ట్స్ , ఎంసిసి వయోలేషన్, గ్రీవెన్స్ కమిటీ, సిజర్ మేనేజ్మెంట్, పోలింగ్ పర్సనల్ రాండమైజేషన్ తదితర కార్యక్రమాల వివరాలను, తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా కు వివరించారు. జిల్లాలో చెక్ పోస్ట్ నిర్వహణ, తీసుకుంటున్న చర్యలు గూర్చి, ఎన్నికల దృష్ట్యా చేపడుతున్న పోలీస్ బందోబస్తు వివరాలను ఎస్పి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్.పి. విజయబాస్కర్, డి.ఆర్.ఓ. బి.దయానిధి, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి, డి.ఎస్.ఓ. కెవిఎల్ఎన్ మూర్తి, డిఎంఅండ్ హెచ్ వో డాక్టర్ హేమంత్, సిపివో జి.రామారావు, మత్స్యశాఖ ఎడి ప్రసాదు, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, కమాండ్ కంట్రోల్ రూమ్ లో వివిధ విభాగాల నోడల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెందుర్తి నియోజకవర్గంలో ఒటర్ లిస్ట్ లో తప్పులు సరి చేయాలి

### -జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల



పరవాడ ఏప్రిల్ 6 మేజర్ న్యూస్: పెందుర్తి నియోజకవర్గం లో సార్వత్రిక ఎన్నికల ఓటర్ లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని వీటిని సరి చేయాలంటూ పెందుర్తి నియోజకవర్గం ఎన్నికల కార్యనిర్వహణ అధికారి (ఎలక్ట్రో రిటర్నింగ్ ఆఫీసర్)ను కోరామని ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి,జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం పెందుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి పత్రం అందించారు. ప్రధానంగా వాటర్ లిస్ట్ లో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేసిన వాటిలో ఓటర్ లిస్టులో ఉన్న డబల్ ఎంట్రీలను తొలగించాలని ,సమాన డోర్ నెంబర్ లపై ఉన్న పది అంతకన్నా ఎక్కువ ఉన్న ఓట్లను తొలగించాలని,జీరో డోర్ నంబర్స్ పై నమోదైన ఓట్లను పరిశీలన చేసి తొలగించాలని అంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## జగ్జీవన్‌రామ్ కు భారతరత్న వచ్చేలా ప్రయత్నిస్తా

### రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు



విశాఖపట్నం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న సాధించి తీరుతానని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు అన్నారు. రామాటాకీస్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హాల్లో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ జయంతి సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జగ్జీవన్ రామ్ సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ఆయన చేయని మంత్రి పదవి లేదంటే అతిశయోక్తి కాదన్నారు. నిరంతరాయంగా పార్లమెంట్‌కు ఎన్నికైన గొప్ప మహనీయుడని ఆయన దళితుల అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. అందుకే ఆయనకు భారత రత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అందుకోసం కేంద్రంతో శాయశక్తులా పోరాడతానని చెప్పారు. సభాధ్యక్షత వహించిన మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ మొదటి నుంచి పేదలకు అండగా ఉంటూ అక్కున చేర్చుకునే మహనీయుడని చెప్పారు. రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు ఎందరో దళితులు రైల్వేలో ఉద్యోగం పొందేందుకు కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జేవీ ప్రభాకర్, కోశాధికారి గారా సత్యన్నారాయణ, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు , రాపేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పలువురు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని జగ్జీవన్‌రామ్ సేవలు కొనియాడారు.

## భీమిలిలో టీడీపీ క్యాడర్‌తో 'గంటా' చిట్‌చాట్



భీమునిపట్నం, ఏప్రిల్ 06, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమావేశం లో మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికలు ప్రతిష్టాత్మకమైన ఎన్నికలుఈ ఎన్నికల్లో మనం అత్యధిక మెజారిటీతో గెలవాలి అందుకు కస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూతు ఇంచార్జిలు కృషిచేసి బూతులు నుంచి యూనిట్ లెవెల్ క్లస్టర్ లెవెల్ వరకు కూలంకషంగా ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టి ఓటర్లను ప్రతి ఒక్క వాటర్లో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ ఫిక్స్ హామీలను ప్రజలకు వివరించి రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు పాలల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలియజేయాలి.రాను ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేసి బిజెపి మరియు జనసేన కార్యకర్తలతో మమేకమై ఉమ్మడి పార్టీల కూటమి అత్యధిక మెజారిటీతో ప్రభుత్వ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా బూత్ కన్వీనర్ లను ప్రతి బూతులో ప్రతి ఓటర్లు కలిసే విధంగా ప్రణాళిక తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఇందుకు భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు కృషి చేయాలని కోరారు.

## నర్సీపట్నంలో మేలుకో మహిళా కార్యక్రమం విజయవంతం

### మహిళలతో కిక్కిరిసిన సభా ప్రాంగణం



నర్సీపట్నం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్ : నర్సీపట్నంలో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేలుకో మహిళ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, తెలుగుదేశం నేషనల్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ జ్యోత్స్న, టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు తేజస్విని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పొత్తు ఎందుకు పెట్టుకోవలసి వచ్చిందో సోదాహరణంగా మహిళలకు వివరించారు. పదవుల కన్నా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ముఖ్యమనే ఒకే ఒక్క సంకల్పంతో మూడు పార్టీలు పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళు తున్నామన్నారు. సీఎం రమేష్ 25 సంవత్సరాలు రాజకీయాలలో ప్రజాభిమానాన్ని చూరగొన్న నాయకుడని, తన ప్రాంత ప్రజల గొంతుకను పార్లమెంటులో గళమెత్తిన అనుభవజ్ఞుడన్నారు. డబ్బుంటే ఎవరైనా రాజకీయ నాయకుడు కావచ్చని, కానీ లీడర్ అవ్వాలంటే తెగువ ఉండాలన్నారు. సీఎం రమేష్ ప్రతిపక్షాల అన్యాయాన్ని పార్లమెంటులో ప్రశ్నించగలగే సత్తా ఉన్న నాయకుడన్నారు. అయ్యన్నపాత్రుడు ఆరుసార్లు శాసనసభ్యునిగా, ఐదు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పదవి లేకపోయినా ముఖ్యమంత్రి అవినీతి పాలనను ఎండగట్టిన నాయకుడని కొనియాడారు. నిత్యావసర ధరలు, గ్యాస్, కరెంటు ధరలు పెరగడమే కాకుండా వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు 50 శాతం పెరిగాయన్నారు . ఇటువంటి అరాచక పాలనను గద్దె దించే వరకు మహిళలు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు. ఈ మహిళల ఉత్సాహం తాడేపల్లి ప్యాలస్ కు వినిపించేలా అయ్యన్నపాత్రుడును, సీఎం రమేష్ ను ఎమ్మెల్యే ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.ల ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, సుకల రమణమ్మ, లాలం సాయి ప్రశాంతి, అద్దేపల్లి సౌజన్య, అల్లంపల్లి శిరీష, ఐ సత్యవతి, చింతకాయల సువర్ణ, చింతకాయల దివ్య, ఆడారి మంజు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి మరల అవకాశం ఇవ్వండి
### ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం టౌన్, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: తమ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా తనకు గెలిపించాలని జోగారావు తనదైన శైలిలో ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. ముఖ్యంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం నుంచే ఎన్నికల ప్రచారాన్ని వార్డు వార్డుల్లో కొనసాగిస్తున్నారు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డుల్లో సుడిగాలి పర్యటన చేసి, ఆయా కాలనీ శివారు ప్రజలు సైతం కలిసి వైసిపి పనుల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఇంకోసారి తనకు ఎన్నుకోవాలని కోరారు. గడిచిన ఐదేళ్ల నుంచి అవినీతి లేని పాలన అందించామని, జగన్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసిన సంగతి ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించమని అలాగే ఎన్నడూ లేని విధంగా పట్టణంలో అభివృద్ధి పనులు చేసి చూపించామని ప్రధానమైన తాగునీరు సమస్య సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలను పరిష్కారం చూపమని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు .ఆయనతోపాటు ఆయా వార్డు కౌన్సిలర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీఎస్పీ 15వ బెటాలియన్ కానిస్టేబుల్‌పై కేసు



గొలుగొండ, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: పెళ్లి చేసుకుంటానని ఓ వితంతువును నమ్మించి కొంత కాలం సహజీవనం చేసిన అనంతరం నిరాకరించిన ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన అందించారు. ఏఎల్ పురానికి చెందిన వితంతువును అదే గ్రామానికి చెందిన ఏపీఎస్పీ 16వ బెటాలియన్(విశాఖపట్నం) కానిస్టేబుల్‌గా పని చేస్తున్న అడ్డబోయిన బాలరాజు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. మూడేళ్లుగా ఆమెతో సహజీవనం చేస్తున్నాడు. తీరా పెళ్లి ప్రస్తావన తెచ్చేసరికి సదరు కానిస్టేబుల్ నిరాకరించాడు. దీంతో ఆమె మనస్థాపానికి గురై రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించిందని ఎస్సై చెప్పారు. బాధితురాలు ప్రస్తుతం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



గొలుగొండ, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: మండలంలోని ఏజెన్సీ లక్ష్మీ పురం గ్రామానికి చెందిన 42 మంది గ్రామ వాలంటీర్లు మూకుమ్మడిగా శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు రాజీనామా లేఖలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు పెడుతున్న ఇబ్బందుల కారణంగా తామంతా మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని చెప్పారు.

## రెండు సచివాలయాల వాలంటీర్లు రాజీనామా



మాకవరపాలెం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: మండలంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు శనివారం మాకవరపాలెం, జీ.కోడూరు సచివాలయాల వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఇప్పటికే 210 మంది రాజీనామా చేయగా, మరో 40 మంది ఎంపీడీవో చంద్రరావుకి అందజేసి వాటిని ఆమోదించాలని కోరారు. ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు కృషి చేస్తామని వారు తెలిపారు.

### ఉపాధ్యాయ పనులు
## నాణ్యమైన పనులు చేపట్టాలి
### అంబుడ్స్ పర్సన్ చత్రపతి అన్నపూర్ణ

రామభద్రపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: రామభద్రపురం గ్రామంలో జరుగు తున్న ఉపాధి హామీ పనులు ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కొలతలు ప్రకారం ప్రభుత్వం అందజేస్తున్న 300 వేతనం పొందాల న్నారు ప్రతి కుటుంబం 100 రోజులు పనులు పూర్తి చేసి విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం మండలంలో 22 గ్రామపంచాయతీలు దాతలు ఇచ్చిన మెడికల్ కిట్లను 1000 ఓఆర్ఎస్ ప్యాకెట్లను వేతన్దారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ ఏపీవో తిన్నదరావు ఈసీ సత్యనారాయణ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్టపల్లిలో 9 మంది వాలంటీర్లు రాజీనామా
### రాజీనామా లేఖలు అందలేదు: ఎంపిడిఓ



చీపురుపల్లి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: మండలంలోని మెట్టపల్లి సచివాలయం పరిధిలో సేవలందిస్తున్న 9 మంది వాలంటీర్లు రాజీనామా చేస్తున్నట్టు శనివారం ప్రకటించారు. అయితే వారంతా రాజీనామా పత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాల్సి వుండగా సచివాలయం ఉద్యోగికి అందజేసినట్లు తెలిసింది.

**రాజీనామా లేఖలు ఇచ్చిన అందలేదు: ఎంపిడిఓ**

ఇంతవరకు చీపురుపల్లి మండలములో గల గ్రామ వాలంటీర్లు ఎవ్వరు వారి రాజీనామా లేఖలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయమునకు అందజేసియుండలేదని ఎంపిడిఓ శ్వేత తెలిపారు.

# తాగునీటిపై తప్పుడు ప్రచారం విడనాడాలి



అరకులోయ, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: తాగునీటిపై తప్పుడు ప్రచారాన్ని విడనాడాలని సుంకరమెట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చినబాబు, గిరిజన సంఘం నాయకుడు కిండంగి. రామారావు విజ్ఞప్తి చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కొంతమంది చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పిరిబంధ, పెదగంగుడి, సంఘం వలస, దండబాడు, దాబుగుడ తదితర గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఉన్నట్టు కొందరు పనిగట్టుకొని చేస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని వారు కోరారు. సుంకరమెట్ట పంచాయతీకి చెందిన అన్ని గ్రామాల్లో తాగునీరు పుష్కలంగా ఉందన్నారు. ఈ వేసవి సీజన్లో గిరిజనులకు మంచినీటి సమస్య ఉండబోదని వారు తెలిపారు. ఆయా గ్రామాల పెద్దలతో కలిసి అన్ని గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్య లేదని గుర్తించామన్నారు. తమను రాజకీయంగా దెబ్బతీయాలన్న ఆలోచనతో కొంతమంది పథకం ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నారని వారు చెప్పారు. తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్న కొంతమంది వ్యక్తులు నిరాధారణమైన ఆరోపణలు, విమర్శలు చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే ఇక సహించేది లేదని వారు హెచ్చరించారు. భవిష్యత్తులో తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకక పోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. తప్పుడు వ్యక్తులు పద్ధతిని మార్చుకోకపోతే అవసరమైతే వారిపై అధికారులకు ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడబోమని సర్పంచ్ గెమ్మెలి.చినబాబు, గిరిజన సంఘం నేత కిండంగి.రామారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం కార్యనిర్వాహక సభ్యులు వంతల మిల్కీ నాగేశ్వరరావు, శేషు, శ్రీను, భాస్కరరావు, ఆనంద్, జోసెఫ్, బుజ్జి, డేవిడ్, బాలరాజు, సత్తి, సుశీల, లింగమ్మ, రాధ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం టిడిపి తోనే
### టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు



బాడంగి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: టిడిపి పార్టీతోనే బీసీలందరికి న్యాయం జరుగుతుందనితెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుభవంతో బీసీలు అందరికీ న్యాయం చేసి బీసీలనుఉన్నత శిఖరాలను అధిరోహించేటట్టు చేస్తారని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు అన్నారు శనివారం భీమవరం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు విజయనగరం పార్లమెంటు బీసీ సాధికారత కొప్పల వేలమ జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ వీర సాగరం టిడిపి నాయకులు లచ్చుపతిని ఈశ్వరరావు భీమవరం టిడిపి నాయకులు ఎల్ తిరుపతి లచ్చుపతిని అప్పలనాయుడు బలగతవిటినాయుడు ుజయహెూ బిసి కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా బీసీ డిక్లరేషన్ ప్రజలకు చదివి వినిపించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే 4000 రూపాయలు పించను ఇంటి వద్దకే వెళ్లిఅందజేస్తామని, బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి అన్నింట్లో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని వారు తెలిపారు మద్యపాన నిషేధము అని చెప్పిప్రజల జీవితాలతో ఆటలాడుతూ నాణ్యతలేని మద్యమును అధిక ధరలకు అమ్ముతుందని మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు అవ్వ తాతలకు ఇచ్చిన పింఛన్లు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు చంద్రబాబు తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని కావున రాష్ట్రంలో సుభిక్ష పాలన కావాలంటే ప్రజలంతా తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యేఅభ్యర్థి బేబి నాయునకు అదేవిధంగా పార్లమెంటు అభ్యర్థి కే అప్పలనాయుడులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు జగన్మోహన్ రెడ్డి పాలనా లో ఇప్పటికే రాష్ట్రం అన్ని విధాల వెనుకబడిపోయిందని యువత నిరుద్యోగ సమస్యతో సతమతమవుతుందని నిజమైన విజన్ ఉన్న నాయకుడు అనుభవజ్ఞుడైన చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి గా మనమంతా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు చంద్రబాబు తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు భీమవరం టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనున్న వాలంటీర్లు



రావికమతం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: ఉద్యోగ ధర్మానికి కట్టుబడి ఇంతవరకు తమకు కేటాయించిన పనులు మాత్రమే కొనసాగించామని దొండపూడి గ్రామం వాలంటీర్లు తెలిపారు. తమపై రాజకీయ పార్టీలు ఆరోపణలు నేపధ్యంలో శనివారం 20 మంది వాలంటీర్లు రాజీనామాలను ఎండిఓ కు సమర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత కొంతకాలంగా తమకు కేటాయించిన ఇళ్లలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మాత్రమే అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఏనాడు వైఎస్ఆర్సిపి కి కార్యకర్తలు లా పని చేయలేదన్నారు . నామమాత్రపు వేతనంతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమపై అకారణంగా రాజకీయ పార్టీల నాయకులు నిందలు వేశారని,గుట్టుగా ఉద్యోగం చేస్తున్న వారిని వీధిలోకి లాగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగూ మచ్చ పడిందిని ఇక ఎందుకు మడి కట్టుకొని ఉండాలని భావించి తమ పదవులకు రాజీనామాలు చేసామన్నారు. ఇకనుంచి జగన్మోహన రెడ్డికి, కరణం ధర్మశ్రీ కి సైనికుల పనిచేస్తామని బహిరంగంగా ప్రకటించారు.. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఎటువంటి సిఫార్సులు లేకుండా అందుతాయిని గట్టిగా విశ్వసిస్తున్నామన్నారు. ఈ కారణంగానే ప్రత్యక్ష రాజకీయాల్లో

# నిబంధనలపై అవగాహన

రామభద్రపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: సార్వత్రికి ఎన్నికల్లో సంబంధించి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జ్ఞాన ప్రసాద్ మండలంలో సోంపురం గ్రామంలో గ్రామస్తులతో ఎన్నికలకు సంబంధించి ఏ విధంగా నడుచుకోవాలో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్రామాల్లో ఎక్కడ ర్యాలీలు నిర్వహించవద్దని చెప్పారు అలాగే పార్టీలకు చెందిన బ్యానర్లుపేకిసిలి ఎన్నికలు అధికారులు అనుమతి తీసుకున్న తర్వాత ఏర్పాటు చేయాలని చెప్పారు మద్యం డబ్బులు పంపిణీ కార్యక్రమం వంటి కార్యక్రమాలు తీసుకుంటామని చెప్పారు కక్షలు తగువులకు గ్రామస్తులంతా ఏకతాటిపై నిలిచి సత శాతం ఓటింగ్ జరిగేటట్లు నమోదు చేసేందుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్.కోట న్యాయవాదులు
### - తాత్కాలిక అద్దె భవనంలోకి కోర్టును మార్చేందుకు హైకోర్టు ఉత్తర్వులు జారీ
### - జిల్లా జడ్జి విశాలాంధ్ర



శృంగవరపుకోట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: ఇటీవల నూతనంగా ఎన్నికైన శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బి.సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. కొత్తగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీకు శుభవార్త అంటూ శిథిలావస్థకు చేరిన ప్రస్తుత శృంగవరపుకోట కోర్టును ఎస్.కోట పట్టణంలోని శ్రీసాయికృష్ణ కళ్యాణ మండపంలోకి తాత్కాలిక అద్దె ప్రాతిపదికన మార్చేందుకు హైకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి తెలియజేస్తూ సంబంధిత ఉత్తర్వుల ప్రతిని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యవర్గ సభ్యులకు అందజేశారు. అద్దె భవనంలో తాత్కాలిక కోర్టును సక్రమంగా నిర్మించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూరిదేముడు, కార్యదర్శి బి.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి ఎల్.అప్పారావు, కోశాధికారి బి.త్రిమూర్తులు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, మాజీ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, న్యాయవాదులు ఎస్టీవీ దాసు, గేదెల ప్రకాష్, టీవీఆర్ మూర్తి, బి.రామకృష్ణ, బీవీఎస్ రామారావు, ఎన్.సత్యనారాయణ, ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోండి
### - ఎన్నికలకు పటిష్ట బందోబస్తు
### - ట్రైన్ డిఎస్పి మహేంద్ర, సిఐ. శ్రీనివాస్



వంగర, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: వంగర మండలంలోని శనివారం లక్ష్మింపేట, కొట్టిస, మద్దువలస, వంగర గ్రామాలలో సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ తో ఎన్నికల ప్రశాంతంగా జరగడం కోసం ఆయా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను శనివా రం ట్రైన్ డిఎస్పి మహేంద్ర రాజాం రూరల్ సిఐ, శ్రీనివాసరావు, వంగర ఎస్సై జనార్దన్ లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడానికి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూ, అలానే గ్రామంలో అసాంఘిక శక్తులు ఎటువంటి అల్లర్లు చేయకుండా నిరోధించడానికి సమస్యఆత్మక, అత్యంత సమస్య ఆత్మక గ్రామాల్లో ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా వారు ఓటర్లకు, గ్రామాల్లో పెద్దలకు అవగాహన కల్పించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ట్రైనీ డీఎస్పీ మహేంద్ర, సీఐ.శ్రీనివాస్, వంగర ఎస్సై జనార్ధన్, సెంట్రల్ ఆర్మాడ్ పోలీస్ ఫోర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

### పాచిపెంటలో గడపగడపకి
# రాజన్న దొర ప్రచారం



పాచిపెంట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పాచిపెంటలో డిప్యూటీ సీ ఎం పిడిక రాజన్న దొర శనివారం గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరును కలుస్తూ మరొక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సాలూరు నియోజకవర్గంలో 11వందల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశామని మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి రాజన్న దొర ఏమిటో చూపిస్తానని అన్నారు. రాజన్న దొర ప్రచారానికి అనూహ్య స్పందన రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసి మీకు న్యాయం జరిగిందని అనిపిస్తే వైఎస్ఆర్సిపి పార్టీకి ఓట్లు వేయ్యాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్న మాటలను మరొక్కసారి ప్రజల ముందు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాల అందించి దేశానికే ఆంధ్ర రాష్ట్ర కీర్తిని జగన్మోహన్ రెడ్డి అందించారని ఆయన ప్రచారంలో వినిపించారు. వైస్ ఎంపీపీ మీసాల నారాయణమ్మ ఇంటి నుంచి పర్యటన ప్రారంభించిన పీడిక రాజన్న దొర ఇంటింటికి వెళ్లి తనకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎరుకల వీధిలో మేదర బుట్టలను అల్లి వారితో మమేకమై కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేదవాడికి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే పథకాల అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, వైస్ ఎంపీపీ కోరిపల్లి రవీంద్రనాథ్, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దోల బాబ్జీ, పాచిపెంట వీరం నాయుడు, ఎంపీటీసీ దండి ఏడుకొండల రావు, మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయల గౌరీశ్వరరావు, మీసాల ఆదినారాయణ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విజయీభవ.. లక్ష్యం సిద్ధిరస్తు
### బోనెల ప్రచారంలో మహిళల ఆశీర్వాదం



పార్వతీపురం, ఏప్రిల్ 6, మేజర్ న్యూస్: కూటమి తరపున తెలుగుదేశం పార్టీ పార్వతిపురం నియోజకవర్గ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ప్రచార కార్యక్రమం రోజురోజుకీ ప్రజాదరణ పొందుతూ క్యాడర్లో జోష్ ను నింపుతుంది. శనివారం సాయంత్రం సీతానగరం మండలం పణుగుపేట గ్రామంలో కూటమి నాయకత్వం తో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. కుటుంబాలతో మాట్లాడుతూ రాష్ట్రం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల పేద లు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కాగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు మూలంగా ప్రతి కుటుంబానికి రమారమి లక్ష రూపాయలు పైబడి ఆర్థిక ఆసరా ఏడాదికి లభిస్తుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతోనే పింఛన్లను నాలుగువేలకు పెంచడమే కాకుండా ఇంటి వద్దకే లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపడతానని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ మరింత ముఖ్యంగా అధికారంలోకి వచ్చినప్పటి నుండి కాకుండా ఏప్రిల్ నెల నుండి పింఛన్లు మొత్తం లబ్ధిదారులకు పెంచిన మేరకు అందే విధంగా భరోసా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుందని కాకపోతే నిబంధనల మేరకు పనితనం ఆధారంగా కొనసాగిస్తామని పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని వివరించడం జరిగింది. అధికార వైఎస్ఆర్సిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురయ్యారని దగాపడ్డారని మాయమాటలకు నమ్మి జగన్ ప్రభుత్వంతో మోసపోయారని రాబోయే రోజుల్లో జగన్ నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే పరిస్థితి ఎన్నికల రూపంలో వస్తుందని అన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుర్తు సైకిల్ పైన అలాగే భాజపా ఎంపీ గుర్తు, కమలం పైన ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం యావత్తు మహిళలు గ్రామస్తులు సాదరంగా స్వాగతించి పూలతో సత్కరించి ఆశీర్వదించడం కనిపించింది. క్రమంలో దానికి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కాకుండా చూడాలి
### వేతనదారులతో ముఖాముఖి



పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 6, మెజరన్యూస్: ఎండతీవ్రతల దృష్ట్యా ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానంగా వడదెబ్బ బారిన పడకుండా పనుల ను త్వరగా ముగించుకోవాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్రావు అన్నారు. శనివారం కొమరాడ మండలం పరశురాంపురం గ్రామంలో ఉపాధిహా మీ వేతనదారులకు వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి అవగాహన కల్పించారు.బయట ఉష్ణోగ్రతలు కారణంగా శరీరం ఎక్కువ నీరు,లవణాలను కోల్పోతుందని, వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని, నీరు,నిమ్మరసం,మజ్జిగ,ఓఆర్ఎస్,కొబ్బరినీళ్లు ,,ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న మొదలగు ద్రావణాలు త్రాగుతూ ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది వద్ద గ్రామాల్లో అందుబాటులో ఉంటాయని, అలాగే ఎవరికి వారు ద్రోపదార్ధాలు తమ వెంట తప్పనిసరిగా తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం వేతన్దారులను ఉద్దేశించి మాట్లాడుతూ వడదెబ్బకు గురయ్యే సమయంలో తలనొప్పి,తలతిరగడం,వికారం,జ్వరం,స్పృహ కోల్పోవడం, అపస్మారక స్థితి మొదలగు లక్షణాలు ఉంటాయని వివరిస్తూ, ప్రాథమి కంగా వెంటనే చేపట్టాల్సిన చర్యలను ఒక డెమో రూపంలో చేయించి,ప్రదర్శించి అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు.వెంటనే దగ్గర్లో చల్లని నీడ ప్రదేశానికి తీసుకువెళ్ళి, తడిగుడ్డతో శరీరాన్ని రుద్దుతూ ఉండాలని,స్పృహలో ఉన్నప్పుడే మాత్రమే నీరు త్రాగించలని అన్నారు.ఇంకా అపస్మారక స్థితిలో ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి, ఆసుపత్రికి తరలించాలన్నారు.గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం ఆయన అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పరిశీలన చేశారు.పిల్లలకు తరచుగా నీరు త్రాగించాలని ఎవరికైనా జ్వరం అనిపిస్తే వెంటనే తెలియజేయాలన్నారు. డ్రైడేలి లికార్యక్రమంలి గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని డిఎంఓ పరిశీలించారు. ఆయన వెంట ఏఎంఓ సూర్యనారాయణ,పిహెచ్ఎన్ విజయకుమారి, వైద్య సిబ్బంది రామకృష్ణ,లత,ప్రమీల, ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ సిబ్బంది ఎల్లయ్య, జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బైకు బోల్తా పడి ఒకరు గాయాలు

**రామభద్రపురం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో గోబుల్ స్కూల్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన బైక్ బోల్తా పడి ఒకరు గాయాలు అయినట్లు ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు బొబ్బిలి మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన ఖాజా వేణుగోపాలస్వామి రామభద్రపురం నుండి తన స్వగ్రామ్ అయిన మెట్ట వలస వెళుతుండగా ఈ ప్రమాణం జరిగిందని తలకు తీవ్రమైన గాయం అయి నందు వల్ల విజయనగరం ప్రభుత్వాసుల తరలించినట్లు తెలిపారు.

## శత శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఏపీఎం ఏ లలిత




**మెలియాపుట్టి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను స్వేచ్ఛయుత వాతావరణంలో శతశాతం వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం ఏ లలిత అన్నారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు పాతపట్నం ఏసీ మనోరత్నం ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన "నీ ఓటు–నీ భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయం నుండి మూడు రోడ్లు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు వినియోగంకు సంబంధించి అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఆయనతో పాటు ఏపీఎం లలిత,త్రినాధమ్మ,సీసీ లు, వెలుగు వీఓఏలు,ఓబిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలి

**రేగిడి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని రాజాం రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ ఐ శ్రీనివాసరావు లు కోరారు. శనివారం బూరాడ,లచ్చనవలస, సోమరాజు పేట, అంబఖండి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల పై అవగాహన కల్పించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలెవ్వరూ ఎలాంటి గొడవలకు దిగరాదని, ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వారి ఔదార్యం మరువ లేని ది..

### - ఆ కుటుంబానికి ఎంతో పెన్నిధి
### - మృతిని కుటుంబానికి సచివాలయం ఉద్యోగులు వితరణ



**తర్లాం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** ఇటీవల నుండి రోడ సచివాలయం ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్ గుండె పోటు తో మృతి చెందిన సంఘటన పాఠకులకు విదితమే. అందుకు స్పందించిన మండల పంచాయితి కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్ లు సచివాలయం ఉద్యోగులు అందరూ వెరసి రూ.. లక్షా పదిహేను వందల రూపాయలు ఆ కుటుంబానికి ఎం.పి.డి. ఓ.బి. మధుసూదన రావు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించడం.విశేషం. మానవతా దృక్పథంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న సచివాలయం ఉద్యోగులు మంచి మనసుకు హేట్సాఫ్ అని చెప్పాలి. వారి ఔ దార్యాన్నికి మండల ప్రజలు హర్షం ప్రకటించడం మరో విశేషం. నిన్న మొన్నటి వరకు తమతో కలిసి జీవించి ఒక్క సారిగా లేడన్న నిజాన్ని ఇప్పటికీ జీర్ణించు కొ లేకపోతున్నామని అతని సహచరులు తమ బాధను వ్యక్తం చేయడం పట్ల పలువురు తమ విచారాన్ని వ్యక్తం చేశారు. ఏది ఎలా ఉన్నప్పటికీ అతను ఏ లోకం లో ఉన్నా ఆత్మ సాంతించాలని వారు కోరుకున్నారు.

## వైకాపా ఎన్నికల నియమావళి ఉల్లంఘన

### - ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి
### - పలాస నియోజకవర్గం టిడిపి నేతలు



**పలాస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** పలాస–కాశీబుగ్గ టౌన్ క్లస్టర్ ఇన్చార్జి లొడగల కామేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ నందు పలాస టౌన్ అధ్యక్షులు బద్ద నాగరాజు మాట్లాడుతూ వైకాప వాళ్ళ దొంగ బుద్ధి ఇంకా పోలేదని ఒక జెండా కట్టడానికి పర్మిషన్ అడిగి 10 జెండాలు కడుతున్నారని, గోడలకు బులుగు రంగులు వేస్తూ ప్రజస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు! ఈ విషయం అధికారులకు తెలియజేసిన స్పందించడం లేదని అన్నారు! ఇదే విధానం కొనసాగితే మున్సిపల్ మరియు యంఆర్ఓ ఆఫీసుల ముందు తెలుగుదేశం, జనసేన మరియు బీజేపి కార్యకర్తలందరం నిరసన తెలియజేస్తామని అన్నారు! క్లస్టర్ ఇన్ చార్జ్ లొడగల కామేశ్వర రావు మాట్లాడుతూ దర్జన్యాలు, శవ రాజకీయాలు చేసే వైకాప ప్రభుత్వం పోవాలంటే గౌతు శిరీషమ్మ అత్యధిక మెజారిటి తో సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అన్నారు! ఈ ప్రెస్ మీట్ నందు తెలుగుదేశం నాయకులు చంద్ర శేఖర త్యాడి, గోళ చంద్రరావు, హనుమంతు మురళి, నిత్యానంద పండ, జనసేన, బిజెపి నాయకులు మరియు శివ, రాజేష్, దుర్గా ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఆటో డీ వృద్ధురాలు మృతి

**నరసన్నపేట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సుందరాపురం గ్రామానికి చెందిన మురపాక గౌరమ్మ( 80) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. వియన్ పురం జంక్షన్ వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆటో ట్రాక్టర్ ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న మురపాక గౌరమ్మ మృతి చెందింది.మృతి చెందిన గౌరమ్మ పింఛన్ తీసుకునేందుకుశ్రీకాకుళం మండలం తోట పాలెం లో నివసిస్తున్న కుమార్తె ఇంటి వద్ద నుండి సుందరాపురం వెళ్తున్న సందర్భంగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద కారణాలు తెలియవలసి ఉంది.

## నియోజకవర్గంలో త్రిముఖ పోటీ తప్పదా? గొంప టీడీపీ గూటికి వెళ్ళారా?

**లక్కవరపుకోట, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** ఎస్ కోట నియోజక వర్గం లో త్రిముఖ పోటీ తప్పేటట్లు లేదు టీడీపీ రెబెల్ అభ్యర్థి గొంప కృష్ణను టీడీపీ అధిష్టానం ఎంత బుజ్జగించినా వినకుండా మొండిగా వున్నాడు ఇప్పటికే ఇండి పెండెంట్ అభ్యర్థి గా పోటీకి సిద్ధం అయి వేపాడ మండలం లో ప్రచారం ప్రారంభించారు దీనితో త్రిముఖ పోటీ తప్పదు అని పిస్తుంది అయితే ఎదో ఒక లా గొంప ను బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి చూడాలి మల్లి టీడీపీ గూటికి గొంప తిరిగి వెళతారో లేదో ఈ త్రిముఖ పోటీ లో టీడీపీ వర్గం రెండుగా చీలిపోయి పోటీకి దిగగా వైసీపీ లో కడుబండికి రఘురాజు గొడవ పోవడం తో రెబెల్స్ పోరు పోయినట్లయి వైసీపీ నాయకులు అందరూ కడుబండి వెంట నడుస్తున్నారు టీడీపీ అభ్యర్థిని కోళ్ల పరిస్థితి అయోమయంగా వుంది టీడీపీ కి కంచుకోట అని పిలవబడే ఎస్ కోట లో గత సారి టీడీపీలో వర్గపోరు వలన వైసీపీ జెండా ఎగిరింది

ఈ సారి మల్లి అదే వర్గ పోరు లలిత కుమారిని వెంటాడు తుంది ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదో చెప్పడం సులభం కాదు ఎందుకంటే ప్రధాన అభ్యర్థులు అయినా కడుబండి కి రఘు రాజు వర్గం మద్దతు ఇస్తుందో లేదో తెలియదు అలాగే కోళ్ల కి గొంప వర్గం పూర్తిగా వ్యతిరేకంగా వున్నారు ఎవరి ఓట్లు ఎవరికీ వేస్తారో కచ్చితంగా చెప్పే పరిస్థితి లేదు ఎవరికీ ఎవరు వెన్నుపోటు పొడుస్తారో తెలియని వైనం లో ఎస్ కోట గెలుపు కోసం రసవత్తర రాజకీయాలు ఎత్తుకు పై ఎత్తులతో వ్యూహాలు ప్రతి వ్యూహాలు ఎవరికీ వారే రచిస్తున్నారు చూడాలి చివరకు గెలుపు ఎవరిని వరిస్తుందో ఎస్ కోట కుర్చీ ఎవరికీ దక్కుతుందో.

# వైసిపీ మాయలో పడద్దు

### - అయిదేళ్లలో అభివృద్ధి శూన్యం
### - పంచాయితీ కన్నా దారుణంగా కార్పొరేషన్
### - కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** అసధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి పాలన గాడిలో పెడతామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. శనివారం సాయంత్రం నగరపరిధిలోని హయాతినగరంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోళ్ల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గొండు శంకర్.. ప్రజాగళం పేరిట బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేపట్టారు. అదేవిధంగా గార మండలం సతివాడ గ్రామంలో నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్, లశ్రీకాకుళం రూరల్ మండలం కరజాడ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు. మాజీ ఎంపీపీ గొండు జగన్నాధరావు ప్రచారం చేసారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొనసాగిన సంక్షేమ పథకాలను వైకాపా ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల్లోను వివిధ సాకులతో కోతలు విదిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో అయిదేళ్లలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని, కరకట్టలు కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికలు జరగకుండా కేసులతో నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. దీంతో



పంచాయితీల కన్నా దారుణంగా నగరంలో పరిస్థితులున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.ఎన్ డి ఏ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఎన్నికలు నిర్వహించి కౌన్సిల్ ను ఏర్పాటు చేసి జవాబుదారి తనాన్ని తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాండ్రంకి శంకర్, గుంపా శివప్రసాద్, కోరాడ హరగోపాల్, మైలపల్లి నర్సింహామూర్తి. పీవీ రమణ. దొండపాటి నవీన్. రెడ్డి గిరిజాశంకర్. బుర్రి మధు. అంబటి లక్ష్మిరాజ్యం. పేట పద్మావతి. కృష్ణ, శ్రీను, జనసేన నాయకుడు వరప్రసాద్.యలమంచిలి కృష్ణ, అప్పలరాజు, పట్టిరి తిరుపతి,బీజేపీ నాయకురాలు శవ్వాన ఉమామహేశ్వరి, టీడీపీ, జనసేన. బీజేపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

### - చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు
### - ఎన్నికలపై రావివలసలో సమావేశం
### - ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**గరుగుబిల్లి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వ త్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు కోరారు. మండల పరిధిలోని రావివలస గ్రామములో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శుక్రవారంరాత్రి ప్రజలకు అవగాహ న కల్పించారు. ఈసందర్భంగా సి ఐ మంగరాజు మాట్లాడుతూ ఎటువం టి తగాదాలు వ్యక్తిగత తగాదాలు ఘర్షణలకు ప్రజలు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియకు వికాసం కలిగిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటా యని ఈసందర్భంగా పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ లు, కోర్టుల చుట్టూ తిరగ వద్దని హితవు



పలికారు. అదేవిధం గా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చినమేరంగి పోలీసు సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగా లతో కవాతు నిర్వ హించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావుతో, పాటు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత



**గరుగుబిల్లి, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి గరుగు బిల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసి స్టెంట్ గా పనిచేస్తున్న పూడి మన్మధ రావు శనివారం ఉదయం వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. మండల కేంద్రము పంచాయతీ పరిధిలోని బీసీకాలనీకి చెందిన కలిశెట్టి వెంకట నాయుదు

### పింఛన్ అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ పూడి మన్మధరావు

అనారోగ్యం కారణంగా విజయనగరంలోని ప్రభుత్వ సర్వజ న ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. ఈవిషయం తెలుసుకున్న గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటనాయుడుకి వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. ఆస్పత్రికివెళ్ళి ఫించన్ ను అంద జేయడంపట్ల వెల్ఫేర్ అసిస్టెంట్ మన్మధరావుకు పలువురు అభినం దించారు.

# సొంత ఊరులో ప్రచారం

### - వైసిపి శ్రేణుల్లో ఉప్పొంగిన ఉత్సహాం.. సీదిరి అప్పలరాజు తొలి రోజు ప్రచారం కి శ్రీకారం
### - వైసిపి శ్రేణుల్లో ఉప్పొంగిన ఉత్సహాం

**మందస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న అభిమాన నాయకుడు కోసం ఊరూ వాడ ఏకమయ్యింది.డాక్టర్ సీదిరి అప్పలరాజు తొలి రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభిస్తున్నారు అని తెలిసిన వైసిపి కార్యకర్త స్వచ్ఛందంగా బయలుదేరాడు. దారులన్ని దేవునల్తాడ వైపు సాగిపోయాయి. ఉదయాన్నే గ్రామాల్లో అభిమానులు తమ ద్విచక్ర వాహనాలు తీసి పలాస కాశీబుగ్గ పట్టణానికి చేరుకున్నారు.అక్కడి నుండి భారీ ర్యాలీతో డాక్టర్ సీదిరి అప్పలరాజును దేవునల్తాడ తీసుకు వెళ్లారు.పలాస నియోజకవర్గం అభివృద్ధి సాధకుడు కోసం ఉరకలెత్తిన ఉత్సాహంతో ముందుకు



సాగిపోయారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిరోజు జన సందోహం నడుమ డాక్టర్ సీదిరి దంపతులు కాన్వాయ్ సాగిపోయింది.జయజయధ్వానాలు,జగన్ నినాదాలు, రాజన్న కోసం గెలుపు పిలుపులు మిన్నంటాయి. తొలిరోజు ప్రచారం మా సొంత ఊరు దేవునల్తాడ గ్రామంలో.. కుల దేవతలు, గ్రామదేవతలు, ఇష్ట దేవతుల ఆశీర్వాదం తీసుకొని ప్రచారం సాగుతోంది.

# టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

**మందస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలో దేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేరికలు రోజురోజుకీ పెరుగుతూనే వస్తున్నాయి పలాస నియోజకవర్గం మంత్రి డాక్టర్ సీదిరి వైపే అందరి చూపు.. ఆరు దశాబ్దాల పాటు అభివృద్ధి చేయడం చేతకాని గౌతు కుటుంబం మాకొద్దు.. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంత్రి డాక్టర్ సీదిరి కే మా ఓటు.. పల్లివూరు పంచాయతీ, హుకుంపేట గ్రామంలో ఉన్న అరుణోదయ సేవా సంఘం సభ్యులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు మరి కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరారు.ఆరు దశాబ్దాల పాటు అభివృద్ధి చేయడం చేతకాని గౌతు కుటుంబం మాకొద్దు.. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంత్రి డాక్టర్ సీదిరి కే మా ఓటు అంటూ అవగాహన లేని శిరీషా మాకు వద్దు అంటూ మంత్రి సమక్షంలో వంక రాజ్ కుమార్, గురుప్రసాద్ కొమర, వంక నూకరాజు, వంక రామారావు, వంక యర్రన్న, కొమర నారాయణ, కొమర అప్పారావు, వంక సతీష్, అర్జాల కోదండ, అర్జాల రాజారావు, వంక చిన్నారావు, బడే చిన్నారావు, సూరాడ యర్రన్న, కొమర గురువులు, వంక



రాజులు,వంక సింహాచలం, మైలపిల్లి రాముడు, వంక మహేష్ మరియు తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పిన మంత్రి డాక్టర్ సీదిరి. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ రాజు, పిఏసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరరావు,గురు ప్రసాద్, ఉపేంద్ర,డా ఉమా మహేశ్వర రావు,హేమంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఎచ్చర్ల నియోజకవర్గంలో

## దూసుకుపోతున్న ఎన్ ఈ ఆర్



**లావేరు, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక ఎచ్చర్ల నియోజకవర్గం లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూటమి అభ్యర్థి బిజెపి తరపున పోటీ చేస్తున్న నడుకుర్తి ఈశ్వరరావు ప్రచారంలో భాగంగా దూకుడు పెంచారు ఈరోజు పెద్ద లింగాల వలస వెంకటాపురం గ్రామాల్లో కూటమి కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తూ వీధి వీధిన నినాదాలతో హోరెత్తించారు అనంతరం కార్యకర్తలతో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా క్రమశిక్షణతో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కూటమి ఆశయాలు చాలా గొప్పవని తెలిపారు ఈ రాష్ట్రం మళ్లీ బాగుపడాలంటే కూటమి పార్టీ గెలిస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని తెలిపారు అందుకని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగాలు కల్పన జరగాలన్న రైతులు కు మద్దతు ధర కల్పించాలన్న,, మహిళలకు చేయూతనివ్వాలన్నా కూటమి పార్టీ గెలిపిస్తేనే ఇవన్నీ సాధ్యమవుతాయని ,, తెలిపారు మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని నిప్పులు చెరిగారు ,, ఈయనతో పాటు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మామిడిపల్లిలో బహిరంగ సభ

### కామ్రేడ్ పైలా వాసుదేవ 14వ వర్ధంతి సభ?

**మందస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కామ్రేడ్ పైలా వాసుదేవరావు 14వవర్ధంతి సభ కరపత్రం పైల వాసుదేవరావు తమ్ముడు ఉద్యమ సహచరుడు పైల రామారావు రిట్టపాడులో వాసుదేవరావు స్తూపం వద్ద ఆవిష్కరించారు. ఆయనతోపాటు ఉద్యమంలో పాల్గొన్న రామారావు శ్రీకాకుళసాయుధ గిరిజన రైతాంగ పోరాటం అనేక విజయాలను సాధించింది నిర్బంధాలను ఎదుర్కొందని ఆనాటి పోరాట వీరుల త్యాగాలను గుర్తు చేశారు. వాసుదేవరావు క్లిష్ట పరిస్థితుల్లో ఉద్యమాన్ని కాపాడుతూ పార్వతీపురం ప్రాంతానికి విస్తరింప చేశారనితెలిపారు. చెల్లాచెదురుగా ఉన్న కామ్రేడ్స్ అందరి ని 1972 తర్వాత ఉద్యమాన్ని ఒక దారిలోకి తీసుకొచ్చారు అని ఆయన వివరించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ పైలా వాసుదేవరావు 1952లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా విప్లవ రాజకీయాల్లోకి వచ్చారని సర్వే ఉద్యోగానికి రాజీనామా చేసి స్కూల్ టీచర్ గా సోంపేట మండలం జీడిపుట్టుగా ,పలాస మండలం మాకన్నపల్లిలో ఉపాధ్యాయ ఉద్యోగంలో చేశారు. ఆ కాలంలోనే ప్రజలతో మమేకమై తన కార్యక్రమాల్ని తీవ్రతరం చేశారు. పార్టీకి పూర్తి కాలం కార్యకర్తల అవసరమని ఆనాడు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి కాలం కార్యకర్తగా విప్లవోద్యమంలోకి అడుగుపెట్టారు. అలా వెళ్లిన ఆయన 2010 ఏప్రిల్ 11 అమరుడు అయ్యేంతవరకు ప్రజల పక్షాన నిలబడ్డ విప్లవకారుడు. ఆయన చూపిన మార్గం ఆదర్శనీయం కామ్రేడ్ పైలా వాసుదేవరావు గారు 14వ వర్ధంతి సభ వజ్ర కొత్తూరు మండలం రిట్టపాడులో ఆయన స్థూపం వద్ద ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నాము. పలాస మండలం మామిడిపల్లి లొ నక్సల్ బరి శ్రీకాకుళ ఉద్యమాలు నేటి సమాజంపై వాటి ప్రభావం అన్న అంశంపై బహిరంగ సభలో స్మారక ఉపన్యాసం చేయడానికి పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ కామ్రేడ్ వి.సంధ్య, సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ,పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.విష్ణు, వాసుదేవరావు గారి కుమార్తె పైల.అరుణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొనీ ఉపన్యాసిస్తారు. ఈ కార్యక్రమంలో జుత్తు వీరాస్వామి (ఐఎఫ్టియు) జిల్లా కన్వీనర్, సవర బంగ్లా కుమార్ వంకల పాపయ్య మురిపిండి తాతారావు (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు, ఎం.వినోద్ పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పైల.అప్పారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాముఖ్యతను గ్రహించాలి

### జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. ప్రతీఒక్కరూ ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొని, వచ్చే ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా విజయనగరం పట్టణంలో డ్వాక్రా మహిళలతో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం నుంచి కన్యకాపరమేశ్వరి, గంటస్థంభం మీదుగా రాజీవ్ క్రీడా మైదానం వరకు ఈ ర్యాలీ జరిగింది. మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు అన్న అక్షరాలతో మానవ హారాన్ని నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం జెసి కార్తీక్ మాట్లాడుతూ, ఓటు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు స్వీప్ కార్యక్రమం క్రింద వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే దివ్యాంగులు, యువత, వాహనాలతో ర్యాలీలు నిర్వహించామని తెలిపారు. మే 13 వరకు స్వీప్ కార్యక్రమాలను వివిధ రూపాల్లో కొనసాస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నికల్లో మహిళలంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు శక్తివంతం అయితే, సమాజం సాధికారతను సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో మార్పు తేవాలన్నా, సంపూర్ణ అభివృద్ధి సాధించాలన్నా మహిళల ద్వారానే సాధ్యపడుతుందని జెసి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, సహాయ కమిషనర్ తిరుమలరావు, స్వీప్ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మెప్మా పిడి సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన అప్పలరాజు ఎన్నికల ప్రచారం



**మందస, ఏప్రిల్ 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం. వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడ నుండి ప్రచారం విజయ తిలకం దిద్ది తనతో పాటు నడిచిన వారి సతీమణి శ్రీమతి శ్రీదేవి, నియోజకవర్గం ప్రజల ఆశీ ర్వాదం తో వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడ నుండి ప్రచారం జి యంఇ కాలనీ నుండి మొదలైన ప్రచారం కోసంగిపురం జం. మొగిలిపాడు జం. మీదుగా పలాస ఇందిరాగాంధీ చౌక్, జీడిపిక్క బొమ్మ, కాశీబుగ్గ మీదుగా వైయస్సార్ స్క్వేర్, చినబడం, బెండి జం. మీదుగా పూండి ప్రయాణమైన ప్రచారం.